Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96 / 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
vas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 268 విశాఖపట్నం, 10 ఆగస్టు 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## 16వ ఫైనాన్స్ కమిషన్ సదస్సు ఏర్పాట్లపై సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 16వ ఫైనాన్స్ కమిషన్ సదస్సుకు హాజరకానున్న కమిషన్ బృందానికి, సదస్సు ప్రాంగణం నందు ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగు ఏర్పాటు నిర్వహించాలని విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఆయన ఆంధ్రా యూనివర్సిటీ ఐఐఎం వేదిక ప్రాంగణంలో అగస్టు 11 నుంచి 13 వరకు నిర్వహించే 16వ ఫైనాన్స్ కమిషన్ సదస్సు నిర్వహణ పనులను జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా (మిగతా 2లో)

## ఆదివాసీ మహిళలతో బాబు నృత్యం



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేళ గిరిజనులతో కలిసి సందడి చేశారు. ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రానికి వెళ్లారు. అక్కడ ఆయనకు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు. అనంతరం (మిగతా 2లో)

## మనీశ్ సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్



ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత మనీశ్ సిసోడియాకు ఎట్టకేలకు బెయిల్ లభించింది. లిక్కర్ పాలసీ కేసులో సుమారు 17 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్న సిసోడియా జైలు నుంచి బయటకు అడుగుపెట్టనున్నారు. ఈ కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారం విచారణకు చేపట్టింది. ఈ సందర్భంగా పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. కేసు విచారణను సాగదీయడం సరికాదని, వేగంగా విచారణ పూర్తిచేయాలని కోరే హక్కు సిసోడియాకు ఉందని పేర్కొంది.

ట్రయల్ జరుగుతోందనే పేరుతో అనుమానితుడిని నిరవధికంగా జైలులో ఉంచుతామని అంటే ఒప్పుకోబోమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఈమేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ఈ కేసును విచారించారు. సిసోడియాను మళ్లీ ట్రయల్ కు పంపడమంటే అతడితో వైకుంఠపాళీ ఆడించినట్లేనని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఇది ఆయన ప్రాథమిక హక్కులను (మిగతా 2లో)

## వైకాపాకు ఆళ్ల నాని రాజీనామా

ఏలూరు (క్రైమ్): వైకాపాకు మరో షాక్ తగిలింది. ఆ పార్టీకి మాజీ డిప్యూటీ సీఎం, ఏలూరు జిల్లాకు చెందిన ముఖ్యనేత ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) రాజీనామా చేశారు. ఏలూరు జిల్లా అధ్యక్ష పదవితో పాటు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌కు రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతో రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఆళ్ల నాని పేర్కొన్నారు. ఈ మేరకు రాజీనామా లేఖను వైకాపా అధ్యక్షుడు జగన్‌కు పంపించారు. వైకాపా హయాంలో డిప్యూటీ సీఎం పదవితో పాటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఆళ్ల నాని పనిచేశారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత



నుంచి పార్టీ కార్యకలాపాలకు ఆయన దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవలే పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా వైకాపాను వీడిన సంగతి తెలిసిందే.

## ఈనెల 12 నుండి ఏపీలో మహిళలకు ఉచిత బస్సు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక ఈ హామీని నెరవేర్చడానికి ఇప్పటికే చంద్రబాబు సర్కార్ రెడీ అయింది. ఎప్పుడెప్పుడా ఉచిత బస్సు ప్రయాణం అని ఎదురుచూస్తున్న మహిళలకు తాజాగా ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శ్రావణంలో శుభవార్త చెప్పారు.

**మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై సీఎం రివ్యూ**

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆర్టీసీ, రవాణా శాఖలపై




ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన ఈనెల 12వ తేదీన సీఎం చంద్రబాబు సమీక్షిస్తారని మహిళలకు ఉచిత ప్రయాణం అమలుపైన అధికారులతో చర్చిస్తారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం త్వరలోనే తామిచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని నిలబెట్టుకుంటుందని మంత్రి మండిపల్లి తెలిపారు.

**మహిళల ఉచిత బస్సు ప్రయాణం అప్పటి నుండే**

గత కొద్ది రోజులుగా ఆగస్టు 15వ తేదీ నుంచి ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు చేస్తారని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఆగస్టు 12వ తేదీన సీఎం చంద్రబాబు రివ్యూ సమావేశంపైన ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉంటే గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యమైందని మంత్రి మండిపల్లి మండిపడ్డారు. కారుణ్య నియామకాలపైన చర్చించామని పేర్కొని, ఉద్యోగుల సమస్యల పరిష్కారంపైన సీఎంతో త్వరలోనే (మిగతా 2లో)

## కేజీహెచ్‌లో ఇబ్బంది కలిగితే ఫిర్యాదు చేయండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేజీహెచ్లో ఇక లంచాలకు తావు లేదని ఇందుకు పాల్పడే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకొంటామని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె..శివానంద హెచ్చరించారు. కేజీహచ్‌లో తన ఛాంబర్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో శివానంద మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని కేజీహెచ్‌లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్లు, రోగుల మద్య అనుబంధం పెరిగేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

రోగులు ఆస్పత్రిలో పడుతున్న ఇబ్బందులు మీద ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో కలెక్టర్ ఆఫీసులో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. రోగులు ఏ ఇబ్బందీ ఉన్నా 0891- 2590100, 2590102 నంబర్స్ కి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఆయుష్మాన్ డిజిటల్ మిషన్ కింద మెడికల్ రికార్డ్స్ నమోదు వల్ల రోగులకు ఎంతో ఉపయోగం అన్నారు. రోగి ఆరోగ్య రికార్డు భద్రంగా వుంటుంది అన్నారు. రోగి అభా ఐ డి నంబర్ చెబితే డాక్టర్ కి ఆరోగ్య చరిత్ర తెలుస్తుంది అన్నారు. రోగుల సహాయం కోసం



ఎనిమిది కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. ఐ సి యూ లో వుండే రోగి సమాచారం వారి కుటుంబానికి తెలిసేలా చేస్తున్నాం. బ్లడ్ రిపోర్ట్ కోసం రోగి వేచి వుండకుండా వాట్సప్ ద్వారా పంపే ఏర్పాటు చేస్తున్నాం. బర్త్, డెత్ సర్టిఫికెట్ కోసం కూడా ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు. ఆధార్ కార్డు ద్వారా సర్టిఫికెట్ జారీ చేస్తాం అని స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ సమావేశంలో సభ్యులు కే జీ హెచ్ మీద చర్చ జరిగింది అన్నారు. మార్చురీ వద్ద మహా ప్రస్థానం అంబులెన్సు మొబైల్ ఫోన్ నంబర్ బోర్డులను ఏర్పాటు చేస్తాం అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రస్తుతం ఆస్పత్రిలో రోజూ 2,800 వరకు ఓ పి నమోదు అవుతుంది అన్నారు. పార్కింగ్ ఏరియా కోసం సన్నాహాలు చేస్తున్నాం అన్నారు. ఓ పీ విభాగంలో ఎనిమిది మంది సిబ్బంది నీ మొబైల్ ఫోన్లలో అందుబాటులో వుంటారని, స్మార్ట్ ఫోన్లు లేని వారికి వో పీ చీటీలు సులభంగా జారీ అయ్యేలా చూస్తున్నాం అన్నారు.

కేజీహెచ్ లో జన జనన మరణ ధ్రుపత్రాలు జారీ విధానాన్ని క్రమబద్ధీకరిస్తున్నామని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో పేషంట్ విషయమై ఇద్దరు భార్యలు క్లైమ్ చేస్తున్నారని, ఆధార్ కార్డులు కూడా సక్రమంగా ఉండడం లేదని ఈ పరిస్థితులను చక్కదిద్ది అర్హులకు న్యాయం చేయదలచినట్లు స్పష్టం చేశారు. ఆయుష్మాన్ భారత్ డిజిటలైజేషన్ మిషన్ ను అమలు చేస్తున్నామని రోగులు వివరాల డిజిటల్ నమోదు మొదలైందని దీనివల్ల ఏ రాష్ట్రంలోని ఏ ఆసుపత్రులలో అయినా డాక్టర్లకు రోగి ఆరోగ్య రికార్డు తెలిసే అవకాశం ఉంటుందని చెప్పారు. భౌతిక కాయాలు మూసుకెళ్లే మహాప్రస్థానం వాహనాల డ్రైవర్లు ఇన్చార్జులు, ఆఫీసర్ల (మిగతా 2లో)

## పాల్‌రాజు ముందస్తు బెయిల్ తిరస్కరించిన హైకోర్టు



ఏపీలో టీడీపీ ఎమ్మెల్యే, మాజీ వైసీపీ ఎంపీ రఘురామకృష్ణంరాజుపై గతంలో సీఐడీ కస్టడీలో జరిగిన హింసపై దాఖలైన కేసులో ఇవాళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సీఐడీ ఏఎస్పీ విజయ్ పాల్ కు హైకోర్టులో చుక్కెదురైంది. రఘురామ దాఖలు చేసిన కేసులో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన చేసిన విజ్ఞప్తిని హైకోర్టు తిరస్కరించింది. దీంతో పోలీసులు ఆయన్ను త్వరలో అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గతంలో వైసీపీ రెబెల్ ఎంపీగా ఉన్న రఘురామరాజు అప్పటి వైసీపీ సర్కార్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ రాజద్రోహం కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అప్పట్లో సీఐడీ కస్టడీలో ఉన్న అయన్ను రాత్రంతా చిత్రహింసలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై రఘురామ సుప్రీంకోర్టు వరకూ వెళ్లి పోరాడి కస్టడీ హింసను నిరూపించారు. దీంతో ఆయనకు బెయిల్ లభించింది. కానీ ఆయనపై దాడి చేసిన అధికారులపై మాత్రం చర్యలు తీసుకోలేదు.

ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అప్పట్లో ఇంటెలిజెన్స్ ఛీఫ్‌గా ఉన్న సీతారామాంజనేయులు, సీఐడీ డీజీగా ఉన్న పీవీ సునీల్ కుమార్ తో పాటు అదనపు ఎస్పీగా ఉన్న విజయ్ పాల్ ను నిందితులుగా చేరుస్తూ రఘురామ ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీస్ను కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. త్వరలో వీరిని అరెస్టు చేసే అవకాశం ఉండటంతో ఏఎస్పీ విజయ్ పాల్ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. (మిగతా 2లో)

## ఇకపై వందేభారత్ రైలుకు మంగళవారం సెలవు



విశాఖ-సికింద్రాబాద్ నగరాల మధ్య నడిచే సెమీ హైస్పీడ్ వందేభారత్ రైలు షెడ్యూల్‌లో మార్పు చోటుచేసుకుంది. విశాఖ-వందేభారత్ రైలుకు ప్రతి మంగళవారం విరామం ప్రకటించారు. ఈ ఏడాది డిసెంబరు 10 నుంచి ఈ మార్పు అమల్లోకి వస్తుంది. ప్రస్తుతం విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్ రైలు ఆదివారం మినహా వారంలోని అన్ని రోజులు నడుస్తోంది.

విశాఖ-సికింద్రాబాద్ మధ్య రెండు వందేభారత్ రైళ్లు నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ రూట్లో ఇప్పటికే పలు ఎక్స్ ప్రెస్ రైళ్లు ఉన్నప్పటికీ, రద్దీని దృష్టిలో ఉంచుకుని రెండో వందేభారత్ రైలును కూడా కేంద్రం ఈ ఏడాది మార్చి నుంచి అందుబాటులోకి తీసుకువచ్చింది.

## ఏయూలో ఫిర్యాదులపై విచారణ ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విభాగాలలో ప్రక్షాళన చేయడానికి ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య జి.శశి భూషణ రావు శ్రీకారం చుట్టారు. ప్రతీ విభాగాన్ని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా తొలి అడుగు వేసారు. దీనిలో భాగంగా వర్సిటీలో విభాగ సిబ్బందిపై వస్తున్న ఆరోపణలు, ఫిర్యాదులపై లోతైన విచారణ జరిపిస్తున్నారు. ఆరోపణలు, ఫిర్యాదులు వాస్తవమని తేలితే తక్షణం చర్యలకు ఆదేశాలు ఇస్తున్నారు. దీర్ఘ కాలంగా ఒకే విభాగంలో తిష్టవేసుకుని పనిచేస్తున్న సిబ్బందికి స్థాన చలనం కల్పించాలని ఆదేశించారు. సిబ్బందికి అంతర్గతంగా విభాగాలలో బదిలీలు జరపాలని నిశ్చయించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు సిఫార్సులు, ఒత్తిడిలు, పైరవీలు చేయించినా సున్నితంగా వాటిని తిరస్కరిస్తూ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులకు సమర్ధ సేవలు, పారదర్శక పాలన అందించే దిశగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం ప్రిన్సిపాల్స్, డీన్‌లు, విభాగాధిపతులు, సిబ్బందితో వేర్వేరుగా వీసీ ఆచార్య శశిభూషణ రావు సమావేశం అయ్యారు.

దీనిలో భాగంగా శుక్రవారం ఇంజనీరింగ్ కళాశాలలో పలు విభాగాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి సిబ్బందితో సమావేశమయ్యారు. ప్రధానంగా సిఎస్ఈ, ఐటి విభాగాల బోధనేతర సిబ్బందిపై పలు ఫిర్యాదులు విద్యార్థులు, తల్లిదండ్రులను వచ్చాయి. వీటిని తనదైన శైలిలో విచారించి, వాస్తవాలను తెలుసకున్నారు. తక్షణం ఈ విభాగాలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి స్థాన చలనం కల్పించాలని అధికారులకు ఆదేశించారు. కొంత మంది సిబ్బంది పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడం, విభాగ ప్రతిష్ట దెబ్బ తినడం, తద్వారా వర్సిటీ ప్రతిష్టకు భంగం వాటిల్లుతున్నట్లు వీసీ దృష్టికి వచ్చింది. వెంటనే ఇటువంటి వారిపై చర్యలకు ఉపక్రమించారు.

కళాశాలల వారీగా నిర్ధారిత సమయం వరకు సిబ్బంది విధులలో ఉండాలని స్పష్టం చేశారు. ఆకస్మిక తనిఖీలు జరుపుతామని, విధుల్లో అలసత్వం వహించినా, నిర్లక్ష్యంగా విధులు నిర్వహించినా తక్షణం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రతీ విభాగం పరిశుభ్రంగా ఉండాలని, (మిగతా 2లో)

## జివిఎంసి అదనపు కమిషనర్‌గా డి.వి.రమణమూర్తి బాధ్యతలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ గా డి.వి.రమణమూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

బాధ్యతలు స్వీకరించడానికి ముందుగా జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోనే పరిశుభ్ర నగరంగా ఇప్పటి వరకు జివిఎంసికి స్వచ్ఛ సర్వేక్షన్లో మంచి ర్యాంకులు లబిస్తున్నాయని, ఈ ఏడాది జరుగబోయే 2024 స్వచ్ఛ సర్వేక్షన్ లో కూడా విశాఖ నగరానికి ఉత్తమ స్థానం సాధనకు కృషి చేయాలని తెలిపారని, ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది పని తీరును మెరుగుపరచాలని, విశాఖ నగర స్వచ్ఛతకు కృషి చేయాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి క్లాప్ వాహనాల ద్వారా నిర్ణీత సమయంలో చెత్త సేకరణ జరిగేలా చర్యలు చేపట్టాలని, అలాగే రెవిన్యూ వసూళ్లను పెంచే దిశగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారని ఆయన తెలిపారు.

## జనసేన నేతలచే విద్యార్థులకు పుస్తకాలు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక తగరపువలస పరిధి బంగ్లామెట్ట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నోటపుస్తకాలు, నేప్కిన్స్ విద్యార్థులకు అందజేసే కార్యక్రమం జరిగింది. జనసేన 1 వ డివిజన్ ఇంచార్జి పరిమి భువనేశ్వరి ఆర్థికసహాయంతో సుమారు 10 వేల రూపాయిలతో కొనుగోలు చేసి అమె విద్యార్థులకు పుస్తకాలను నేప్కిన్స్ ను అందజేశారు. తెలుగుదేశం 1వ డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు పాఠశాలకు 3 నీటి కేన్ లను అందజేశారు. అలాగే టీడీపీ నాయకులు గరే చంద్రమౌళి, గరే సదానంద పాఠశాల లో బాగుగా చదువుతున్న విద్యార్థులకు తమ వంతుగా ప్రతినెలా ఉపకారవేతనం అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమం పాఠశాల నిర్వహణ కమిటీ అధ్యక్షులు షేక్ షర్మిల పందిరి ప్రవీణ్ కుమార్, కొప్పల కృష్ణ, ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లిఅప్పలరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ధ్వంసంపై ఆందోళన



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): విజయవాడ నడిబొడ్డున గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పంపై దాడి చేయడం అమానుషం అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.ధ్వంసం ఘటనను నిరసిస్తూ పార్టీ 3వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు అనపర్తి సూర్య ప్రకాశరావు ఆధ్వర్యంలో నాయకులు భీమిలిలో గల అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పాలాభిషేఖం చేసారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులుఅల్లిపిల్లి నర్సింగ రావు మాట్లాడుతూ .పోలీస్ అధికారులు సమక్షంలోనే కూటమి నాయకులు విధ్వంసంచేసారని ఆయన ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి దళితుల పట్ల ప్రేమతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పాన్ని ఎంతో ప్రతిష్టాత్మక నిర్మించారని అటువంటి మహనీయుని శిల్పాన్ని ధ్వంసం చేయడం అమానుషంఅని ఆయన అన్నారు . మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి పేరును కూడా పగలగొట్టి విధ్వంసానికి దిగిన నాయకులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సందర్భం గా నాయకులు జైభీమ్, జై జై భీమ్ అంటూ నినాదాలు చేసారు.కార్యక్రమం లో నాయకులు కొండబాబు, ఎర్రయ్య రెడ్డి, కోండ్రు రామసూరప్పుడు, గౌరీ నాయుడు, బోని సంజీవరావు, నాగరాజు జగ్గారావు, బర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

23

# చేపల వేటలో ఆధునిక పరిజ్ఞానంపై సమీక్ష



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతికూల, ఆపద సమయంలో మత్స్యకారుల ప్రాణ రక్షణకు వారి బోటులకు ఇస్రో రూపొందించిన ట్రాన్స్పాండర్లు అమరిక ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మత్స్యరంగంలో స్పేస్ టెక్నాలజీ వినియోగంపై శుక్రవారం ఉదయం భారత మత్స్య పరిశోధన సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 23న జరుగనున్న జాతీయ అంతరిక్ష దినోత్సవం వేడుకలు ముందస్తు కార్యకలాపాలలో భాగంగా ఈరోజు ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మత్స్యకారులకు ఉపయోగపడేలా ఇస్రో రూపొందించిన ఈ ట్రాన్స్పొర్డర్లు ప్రతి మోటరైజ్డ్ మరియు మేకనైజ్డ్ బోటు ఓనర్లు అందరూ వినియోగించాలని అన్నారు. ఈ ట్రాన్స్పొండర్లు ఉచితంగా భారత ప్రభుత్వం అందరికీ అందించడం జరుగుతుందని యజమానులందరూ దీనికోసం మత్స్యశాఖ సహకారంతో వారి బోటులకు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వాతావరణం మరియు చేపల పెంపకానికి సంబంధించిన సమాచారాన్ని ఇది అందిస్తుందని, తుఫాను హెచ్చరిక జారీ చేయబడితే మరియు వారికి సమాచారం పంపవలసి వస్తే, అది ఈ పరికరం ద్వారా చేయవచ్చని తెలిపారు. పడవ లోపల అమర్చిన బజర్ నొక్కడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మత్స్యకారులను అప్రమత్తం చేయడానికి ఉపయోగించవచ్చునని వివరించారు. మత్స్యకారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో నిర్వహిస్తున్న కార్యకలాపాలు సామాన్య ప్రజలకు మేలు కలిగేలా చేస్తున్న కృషిని అందరూ అభినందించాలని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో పరిశోధనలు లేకపోతే అభివృద్ధిలో వెనుకపడతామని తెలిపారు. కోవిడ్ సమయంలో మన శాస్త్రవేత్తలు ఎంతో శ్రమించి రూపొందించిన వ్యాక్సిన్ వలన మనతో పాటు ఎన్నో దేశాలకు సరఫరా చేశామని గుర్తు చేశారు. అదేవిధంగా ఇక్కడ ఏర్పాటుచేసిన మత్స్య మ్యూజియం చాలా బాగుందని, ఇది సామాన్య ప్రజలకు, విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా హెడ్ డి.బామిరెడ్డికి తెలిపారు.

ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా అధికారి డి. బామిరెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగా ఈరోజు మత్స్యకార సోదరులకు ఉచితంగా అందించనున్న ట్రాన్స్పాండర్ల వినియోగంపై బోటు యజమానులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. దీని ద్వారా ఎస్ఎంఎస్ సంకేతాలు, అత్యవసర సంకేతాలు, సముద్ర సరిహద్దులు మొదలగు వివరాలు పొందవచ్చని అన్నారు.

జాయింట్ డైరెక్టర్ ఫిషరీస్ జి విజయ మాట్లాడుతూ ప్రతి బోటు యజమాని ఈ ట్రాన్స్పాండర్ ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా వేట సమయంలో ఎక్కడ ఉన్నా ఎటువంటి ఇబ్బందులు కలిగిన దీని ద్వారా సహాయ సహకారాలు పొందవచ్చు అని అన్నారు. జిల్లాలో మొత్తం 350 మోటార్రైజ్డ్ ,760 మేకనైజ్డ్ బోటులకు ఈ సామాగ్రిని ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు ప్రతి బోటు యజమాని వినియోగించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జూనియర్ ఫిషరీస్ సైంటిస్ట్ జీవీఏ ప్రసాద్, అవెంటల్ సీనియర్ ఇంజనీర్ గజానం ప్రసాద్ యాదవ్, సైంటిస్ట్ డిసాక్ అహ్మదాబాద్ జి.సాయి రామకృష్ణ , బోట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్లు,మత్స్యకార సోదరులు ,ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ అధికారులు , సిబ్బంది, విద్యార్థులు , సాగర మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

## జిఓ 217 రద్దుపై నూకరాజు హర్షం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): మత్స్యకారుల జీవనశైలిని, దైనందిన జీవితాల్లో పెనుమార్పులకు కారణమైన జిఓ నెంబర్ 217 ను ప్రభుత్వం రద్దు చేయడం హర్షనీయం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. స్థానికం గా శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ గత వైసిపీ ప్రభుత్వ హయాంలో అమలులోకి వచ్చిన 217 జిఓవల్ల కొన్ని వేల మత్స్యకారుల కుటుంబాల జీవితాలను అస్థవ్యస్థం అయ్యాయని ఆయన ఆరోపించారు చెరువులు, రిజర్వాయర్లపై ఆదారపడి జీవిస్తున్న మత్స్యకారులను నిట్టనిలువునా జగన్ రెడ్డి సర్కార్ చీల్చిందని దుయ్యబట్టారు. చేపల చెరువులను, రిజర్వాయర్లను స్థానిక మత్స్యకారులు లీజుకు తీసుకొని, ప్రభుత్వ నియమావళి ప్రకారం పన్నులు చెల్లించి ఉపాధి చేసుకొనేవారని అన్నారు. కానీ మత్స్యకారుల పాలిట యమపాసంగా తయారైన వైకాపా ప్రభుత్వం 217 జిఓ ను తెరమీదకు తెచ్చి పబ్లిక్ వేలం ద్వారా చెరువులను, రిజర్వాయర్లను పాడుకోవాలని చెప్పడంతో మత్స్యకారుల గుండెలు చిదిమేసినట్టు అయిందని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో జీవచ్ఛవ%శీ%గా బ్రతికిన మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పునర్జీవం పోశారని అన్నారు. మత్స్యకారులకు అండగా నిలబడే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి, స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకి మత్స్యకారుల తరుపున గంటా నూకరాజు ధన్యవాదములు తెలిపారు.

## పంచాంగం

శనివారం 10 -08-2024

క్రోధి నామ సంవత్సరము

దక్షిణాయణం, వర్షరుతువు

శ్రావణ మాసం

తిథి : శు. షష్ఠి రా. 11.33

నక్షత్రం : చిత్త తె. 03.19

వర్జ్యం : ఉ. 09.40 ల 11.26

## నవ్వు నాలుగువిధాలా చేటు!

నవ్వు అన్ని సమయాలలో ముఖానికి అందమూ మనసుకు ఆహ్లాదము కలిగించవు. నవ్వుల వల్ల కలిగిన ఎన్నో అనర్థాల గురించి మన పురాణాలలో ఇతిహాసాలలో చెప్పబడ్డాయి. అలాటి కొన్ని సంఘటనలు చూద్దాము.

సీతాకళ్యాణ సమయంలో సీతారాములను ఆశీర్వదించడానికి శివపార్వతులు కూడా విచ్చేసారు. సీతాదేవిని తనకు పెళ్ళికానుకగా ఏమి కావాలో కోరుకోమన్నాడు పరమేశ్వరుడు.

సీత దీర్ఘదృష్టితో తనకు భవిష్యత్తులో ఏది ప్రయోజనకరమో త్రికాలజ్ఞుడైన త్రినేత్రునికే బాగా తెలుసని అటువంటిదానినే తనకు కానుకగా ఇవ్వమని కోరింది.

పరమశివుడు ఆలోచించాడు. గతంలో త్రిపురాసురులను తన క్రోధపూరితమైన నవ్వుతోనే భస్మంచేశాడు. అటువంటి నవ్వును సమయానుకూలంగా ఉపయోగించుకోమని సీతాదేవికి కానుకగా ఇచ్చాడు.

ఆ నవ్వును సీతాదేవి తన మనసులో భద్రంగా పదిలపరుచుకున్నది.

రావణాసురునిచే లంకలోని అశోకవనంలో చెఱపట్టబడి వున్నప్పుడు సీతాదేవిని చూడడానికి హనుమంతుడు వచ్చాడు. మాటల సందర్భంలో రావణునిపట్ల గల కసిని క్రోధపూరితమైన నవ్వుగా వెళ్ళగక్కింది. అది చూసిన హనుమంతుడు ఆవేశం చెందాడు. లంకా దహనం చేశాడు. నిజానికి ఆనాటి లంకా దహనం జరిగింది హనుమంతుని వలన కాదు. పరమేశ్వరుడు కానుకగా ఇచ్చిన నవ్వును సీతాదేవి ఈసందర్భంలో ఉపయోగించు కున్నది. మహాసాధ్వియైన సీతాదేవి రౌద్రం వలన కలిగిన నవ్వువలనే లంక దహించబడిందని ఒక రామాయణ గ్రంథ వివరణ.

అలాగే రామాయణంలో జరిగిన మరో సంఘటన.

రావణ సంహారం అనంతరం అయోధ్యలో శ్రీరామ పట్టాభిషేకం మహావైభవంగా సాగింది. శ్రీరాముడు తనకు సహాయం చేసిన వానర ప్రముఖులతో సహా అందరినీ సత్కరించి సంతోషపరుస్తున్నాడు.

ఆ సమయంలో పక్కనే వున్న లక్ష్మణుడు ఉన్నట్టుండి ఫకాలున నవ్వాడు. లక్ష్మణస్వామి ఎందుకు నవ్వాడో ఎవరికీ అర్థంకాలేదు. శ్రీరాముడు , సీత , భరతుడు , సుగ్రీవుడు , హనుమంతుడు అందరూ ఎవరికివారే తమలోని ఏదో లోపాన్ని చూసే లక్ష్మణుడు నవ్వాడని అతనిపై ఆగ్రహించారు.

వారిని శాంతింపజేయడానికి వారికి క్షమాపణలు చెపుతూ తన నవ్వుకు గల కారణం గురించి లక్ష్మణుడు ఇలా చెప్పాడు.

సీతారాములతో పద్నాలుగేళ్ళపాటు వనవాసంలో గడిపిన తను ఏ ఒక్కరాత్రి పగలు కూడా ఒక్క క్షణమైనా నిద్రపోకుండా సీతారాముల కాపలాలో గడిపానని ఆ సమయంలో ఒక్క రెప్పపాటు సమయంలో కూడా నిద్రాదేవి ఆవహించలేదు. కానీ ఈ సంతోష సమయంలో యింతమంది ప్రముఖుల సమక్షంలో వున్న నన్ను నిద్రాదేవి ఆవహించిందని తన ఈ దురవస్థకు ఆపుకోలేని నవ్వు వచ్చిందని లక్ష్మణుడు సంజాయిషి చెప్పుకున్నాక కానీ ఆ సభలోని వారి అనుమానం , కోపం తగ్గలేదు.

అందరికీ తెలిసిన మరో నవ్వు పాంచాలి నవ్వు..!

మహాభారతంలో మయసభ ఘట్టంలో దుర్యోధనుని చూసి ద్రౌపది నవ్విన నవ్వువలన ఎన్ని అనర్థాలు , ఎన్ని దుష్పరిణామాలు, ఎన్ని ఘాతుకాలు , ఎంతటి మహా సంగ్రామం జరిగి కురువంశం నాశనమైపోయిందో అందరికీ తెలిసిందే!

అందువలన పదిమందిలో వున్నప్పుడు అకారణంగా నవ్వి నవ్వులపాలు కాకూడదు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### 16వ ఫైనాన్స్ కమిషన్ సదస్సు ఏర్పాట్లపై సమీక్ష

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 16 ఫైనాన్స్ కమిషన్ బృందం విశాఖ నగరానికి వస్తున్న సందర్భంగా అధికారులకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహిస్తూ కమిషన్ బృందానికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ఆంధ్రా యూనివర్సిటీ ఐఐఎంలో జరిగే సదస్సుకు హాజరైన ప్రతినిధుల బృందానికి వసతితో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి ఈ కార్యక్రమాన్ని ద్విగ్విజయంగా నిర్వహించాలన్నారు.

జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఐఐఎం డైరెక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ -1 అజిత, ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వై. శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ జె. విజయలక్ష్మి, పివివిడి. ప్రసాదరావు, ఆర్జీవి. కృష్ణ, ఎస్.ఈ. మెకానికల్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీ మహిళలతో బాబు నృత్యం

గిరిజనులతో కలిసి చంద్రబాబు కొద్దిసేపు థింసా నృత్యం చేసి వారిని ఉత్సాహపరిచారు.

గిరిజనుల వద్దకు వెళ్లి వారిని పలకరించారు. ఆ తర్వాత డప్పు కొట్టి గిరిజనులతో మమేకమయ్యారు. వివిధ వేషధారణలతో వచ్చిన వారితో ముచ్చటించారు. గిరిజనులు తయారు చేసిన ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలకు వెళ్లి, వాటిని పరిశీలించారు. అంతకుముందు అరకు కాఫీ తాగారు.

### మనీశ్ సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్

కాలరాయడమేనని కూడా వ్యాఖ్యానించారు. బెయిల్ ఇవ్వకుండా సుదీర్ఘ కాలంపాటు జైలులో ఉంచడం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకారయోగ్యం కాదన్నారు.

బెయిల్ ఇవ్వకపోవడం అనుమానితుడిని శిక్షించడంగా భావించకూడదనే విషయాన్ని కింది కోర్టులు మరిచిపోయాయంటూ జస్టిస్ బీఆర్ గవాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా, ఈ కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సీబీఐ సాక్షులుగా పేర్కొన్న 493 మంది ఇచ్చిన స్టేట్ మెంట్ లలోనూ మనీశ్ సిసోడియా కేసు ట్రయల్ ను మరింత పొడిగించేందుకు ఎలాంటి అవకాశాలు తమకు కనిపించలేదని వ్యాఖ్యానించారు.

**సిసోడియాకు బెయిల్ రావడంపై ఆప్ నేతల భావోద్వేగం!**

మనీశ్ సిసోడియాకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలు విని ఢిల్లీ మంత్రి అతిశీ కన్నీటిపర్యంతమయ్యారు. ఎట్టకేలకు సిసోడియా బయటకు వస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఇది ఢిల్లీలోని చిన్నారుల విజయమని వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా, ఎన్నో ప్రభుత్వాలు వచ్చి వెళ్లినా చిన్నారుల భవిష్యత్తు గురించి ఎవరూ పట్టించుకోలేదని చెప్పారు. ఎవరికీ రాని ఆలోచన మనీశ్ సిసోడియాకు వచ్చిందని, దానిని చేతల్లో పెట్టి ఢిల్లీలోని నిరుపేద చిన్నారులకు నాణ్యమైన విద్య అందించేందుకు నిరంతరం తపనపడ్డారని గుర్తుచేసుకున్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని అన్యాయంగా జైలుకు పంపారంటూ విమర్శలు గుప్పించారు.

ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఎంపీ రాఘవ్ చద్దా స్పందిస్తూ.. సిసోడియా 530 రోజుల పాటు జైలులోనే గడిపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు బెయిల్ వచ్చిందన్న వార్త విని యావత్ దేశం సంతోషం వ్యక్తం చేస్తోందని అన్నారు. ఢిల్లీలోని చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే సిసోడియా చేసిన నేరమని అన్నారు. విద్యాశాఖలో ఆయన గొప్ప విప్లవాన్ని తీసుకొచ్చారని, ప్రతీ విద్యార్థికి మెరుగైన విద్య అందించాలని తాపత్రయపడ్డారని చెప్పారు.

సిసోడియాకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు నియంతృత్వానికి చెంపదెబ్బలాంటిదని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి గత 17 నెలలుగా ఊచల వెనకే ఉండిపోయారని చెప్పారు. చివరికి ఈ రోజు నిజం గెలిచిందని, సిసోడియాకు న్యాయం జరిగిందని అన్నారు. ఇదేవిధంగా ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ మంత్రి సత్యేందర్ జైన్ లకు కూడా త్వరలో బెయిల్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఈనెల 12 నుండి ఏపీలో మహిళలకు ఉచిత బస్సు

చర్చిస్తామన్నారు.

**జగన్ ఆర్టీసీని నాశనం చేశారు**

ఆర్టీసీలో కాలం చెల్లిన బస్సులను తొలగించి కొత్త బస్సులను తీసుకొస్తామని ,ఆర్టీసీలో 7000 మంది సిబ్బంది కొరత ఉందని, వీటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆర్టీసీ విలీనం పేరుతో జగన్ ఆర్టీసీ కార్మికుల జీవితాలతో చెలగాటమాడాడని నిప్పులు చెరిగారు. ఇక రవాణా శాఖ పై నిర్వహించిన సమీక్షలో కొంతమంది అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

రవాణా అధికారులకు మంత్రి క్లాస్

కొందరి అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి గండి కొడుతున్నారని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఇక రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తుంటే ఆర్టిఏ అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. అక్రమంగా ఇసుక, మైనింగ్ రవాణా చేస్తున్న వాహనాలపై కేసులు నమోదు చేయడం లేదు ఎందుకని మంత్రి మండిపడ్డారు. అధికారులు కట్టుదిట్టంగా వ్యవహరించాలని, అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేలా చూడాలని పేర్కొన్నారు.

### కేజీహెచ్‌లో ఇబ్బంది కలిగితే ఫిర్యాదు చేయండి

నెంబర్లు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. కేజీహెచ్ కు క్యాజువాలిటీలో సంస్కరణ తీసుకొస్తున్నామని ఇతర సిబ్బంది విధులకు హాజరయ్యేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. పరీక్షలు వివరాలు గూగుల్ సెల్ ఫోన్ లకు మెసేజ్ రూపంలో పంపిస్తామని వర్ణించారు దీనివల్ల సకాలంలో వైద్య సేవలు పొందే చెప్పారు. మూడు రాష్ట్రాల ఆరోగ్యప్రదాయనిగా భాసిలుతున్న కేజీహెచ్ లో రోగులకు మెరుగైన వైశ్యులు లక్ష్యంగా పనిచే ఆసుపత్రి హెల్ప్ డెస్క్ లను పెడుతున్నామని అలాగే, మరో ఎనిమిది కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఆపరేషన్ థియేటర్లు ఇంటెన్సివ్ కేర్ సెంటర్ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని కొట్టు గట్టిపడిన చేపట్టమన్నారు వాహనాలు రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నామని పిల్లల వార్డు పక్కన వాహన్లాల పార్కింగ్కు ఏర్పాటు చేశామని తెలి పారు. సంస్కరణలు అమలు చేస్తున్నామని ప్రతి రోగికి వైద్యం అందువలనదే తమ ఉద్దేశమని మరోవైపు ఆసుపత్రిలో ప్రతి వార్డును ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలు ప్రారంభించామని శివానంద్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆర్ ఏం ఓ డాక్టర్ ధవళ భాస్కర రావు కూడా పాల్గొన్నారు.

### పాల్‌రాజు ముందస్తు బెయిల్ తిరస్కరించిన హైకోర్టు

అప్పట్లో రఘురామను తాము కస్టడీలో హింసించలేదని విజయ్ పాల్ లాయర్ చేసిన వాదన నెగ్గలేదు. దీంతో హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

### ఏయూలో ఫిర్యాదులపై విచారణ ప్రారంభం

మొక్కలు నాటి సంరక్షించాలని గరవ్నర్ సూచించిన విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతీ విభాగంలో ఎలక్ట్రికల్, సివిల్ మరమ్మత్తులను తక్షణం చేపట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కిషోర్ బాబు, డీన్‌లు, అధికారులు పాల్గొన్నారు.






### మంచి మాట..

ఏడుతరాల కోసం, ఎంత సంపాదిస్తే మాత్రం ఏం లాభం..



రెండోతరానికి నువ్వు కట్టిన ఇంట్లో నీ ఫోటో పెట్టె ఆసక్తి లేనప్పుడు..

మూడోతరానికి నీ పేరు గుర్తు పెట్టుకునే జ్ఞాపకశక్తి లేనప్పుడు..

వారసులకు సంపద కన్నా ఎక్కువ మంచితనం, సంస్కారం, సభ్యత ఇవ్వండి..



ఆ మంచి మనతోనే మొదలవ్వాలి..

హరే కృష్ణ..

# విశాఖ సమాచారమ్

శనివారం 10-08-2024


## ఉడుపి హోటల్ కథ

ఇంట్లో మనం నలుగురికి లేదా 5గురికి వంట చేయగలం.అంతకంటే ఎక్కువ మందికి చేయటం కొంచెము కష్టమైన పని.మరి 50 లక్షల మందికి వంట చేయడం అంటే మామూలు విషయం కాదు. మహాభారతం లో కురుక్షేత్ర యుద్ధ సమయంలో50 లక్షల మంది పాల్గొన్నారు. వారికి వంట వండినవారు ఎవరు? ఆసక్తికరమైన ఈ విషయం తెలుసుకోండి.

మహాభారత యుద్ధంలో కౌరవుల పక్షాన కొందరు పాండవుల పక్షాన కొందరు ఇలా అందరూ కలిసి 50లక్షలకు పైగా కురుక్షేత్ర యుద్ధంలో పాల్గొన్నారు. కానీ ఇంత జరుగుతున్నా ఇద్దరు రాజులు పాల్గొన లేదు.అందులో ఒకరు విదర్భ రాజైన రుక్మి,రెండవది బలరాముడు.ఆ ఇద్దరు తప్ప అన్ని రాజ్యాలు పాల్గొన్నాయి.

దక్షిణ భారతంలోని ఉడిపి రాజ్యం కురుక్షేత్ర యుద్ధానికి వచ్చింది.ఉడిపిరాజైన నరేషుడు సైన్యాన్ని తీసుకొని యుద్ధ ప్రాంతానికి వెళ్లినప్పుడు కౌరవులు తమ వైపు నిలబడాలని మరో వైపు పాండవులు తమవైపు నిలబడాలని కోరుతారు.

అప్పుడు ఉడిపి రాజు తన తెలివితో ఎటూ వెళ్ళకుండా సలహా కోసం శ్రీకృష్ణ దగ్గరికి వెళ్తాడు.అందరూ యుద్ధం గురించే ఆలోచిస్తున్నారు మరి ఇన్ని లక్షల మందికి భోజనాలు గురించి ఏమైనా ఆలోచించారా?ఎవరు వండి పెడతారు? అని శ్రీకృష్ణుడిని అడుగుతాడు.

మీరన్నది నిజమే మరి మీ దగ్గర ఏదైనా ఆలోచన ఉందా అని నరేషుడుని శ్రీకృష్ణుడు అడుగుతాడు.

అప్పుడు నరేషుడు ఇప్పుడు జరుగుతున్న ఈ మహాయుద్ధం అన్నదమ్ముల మధ్య నడుస్తున్నది,

నాకు ఈ యుద్ధంలో పాల్గొనడం ఇష్టం లేదు.

అందువల్ల నేను,నా సైన్యం ఇరువర్గాల యుద్ధంలో పాల్గొనము.వారందరికి భోజనం చేసి పెడతాము అని ఉడిపిరాజు చెపుతాడు.

అప్పుడు శ్రీకృష్ణుడు రాజా మీ ఆలోచన చాలా అద్భుతమైనది,50 లక్షల మందికి భోజనం వండటం

అంటే మామూలు మాటలు కాదు. ఇది మీ వల్లే సాధ్యమవుతుంది,అందరికీ భోజనాలు తయారుచేయమని చెపుతాడు.

50 లక్షల మందికి భోజనాలు వండాలంటే

భీముడు మరియు అతని సైన్యానికి మాత్రమే వీలవుతుంది కానీ ఈ సమయంలో పోరాడటం

భీముడు కు ముఖ్యం.అందువల్ల భీముని యుద్ధక్షేత్రం వదిలి రాలేడు.అందువల్ల నువ్వొక్కడివే ఇంతమంది సైన్యానికి వంట చేయగల సమర్థుడు అని వంట వండమని కోరతాడు శ్రీ కృష్ణుడు.

నరేషుడు తన సైన్యంతో కలిసి అక్కడ ఉన్న సైన్యాలకు భోజనం తయారు చేస్తాడు నరేష్ ఎలా

వండేవాడు అంటే.. సాయంత్రం వరకు తాను వండిన భోజనం ఒక్క మెతుకు కూడా మిగలకుండా,వృధాకాకుండా వండేవాడు.

రోజులు గడుస్తున్న కొద్దీ సైన్యం కూడా తగ్గిపోయ్యేది.

అయినా సరే వంట మాత్రం అందరికీ సరిపోయేలా వండేవాడు నరేశుడు.

ఇది చూసి అందరూ ఆశ్చర్యపోయోవారు.

ఇది ఎలా సాధ్యం?అంత మంది చనిపోతున్నా చివరికి మిగిలిన వారికి మాత్రమే సరిపోయేలా ఎలా వంట చేస్తున్నారు,అది కూడా ఒక్క మెతుకు కూడా

మిగలకుండా ఎలా వండుతున్నారు అని అందరూ ఆశ్చర్యానికి గురయ్యేవారు.

అసలు నరేశునికి ఎలా తెలుస్తుంది?

ఈ రోజు ఇంతమంది మాత్రమే చనిపోతారని,మిగిలిన వారికి మాత్రమే భోజనం వండాలి అని?..

ఇలా18 రోజులు గడిచిపోయాయి.పాండవులు గెలిచారు.పట్టాభిషేకం జరుగుతుంది.అప్పుడు ధర్మరాజు ఉడిపి నరేషుడుని అడుగుతాడు.. మమ్మల్ని అందరూ తక్కువ సైన్యం ఉన్నా గెలిచామని పొగుడుతున్నారు.కానీ నేను మాత్రం నిన్ను మెచ్చుకోకుండా ఉండలేక పోతున్నాను అని అంటాడు. ఎందుకంటే 50 లక్షల మందికి సైన్యమునకు వంట చేయడం అంటే మాటలు కాదు అది కూడా ఒక మెతుకు కూడా మిగలకుండా వృధాకాకుండా వండడం అంటే మాటలు కాదు.ఇది మహా అద్భుతం ఇలా ఎలా చేశావు? అని అంటాడు.

అప్పుడు నరేషుడు నవ్వుతూ మీరు గెలిచారు కదా దాని యొక్క గొప్పతనం ఎవరికి ఇస్తారు అని అడిగాడు.

అప్పుడు యుధిష్టరుడు శ్రీకృష్ణుడే దీనికి మూలమని మా విజయం యొక్క గొప్పతనం మొత్తం శ్రీకృష్ణునికి చెందుతుంది అని చెప్తాడు.

అప్పుడు నరేష్ మీరు గెలవడానికే కాదు, నేను ఇంతమందికి సరిపడా వంట వండడానికి కూడా శ్రీకృష్ణుడే కారణం.కాబట్టి ఈ గొప్పతనమంతా శ్రీకృష్ణుని కే చెందుతుంది అని చెప్తాడు.

ఇది విని సభలో ఉన్నవారంతా ఆశ్చర్యానికి గురి అవుతారు.

ఇది ఎలా సాధ్యం? శ్రీకృష్ణుడు ఎలా

కారణం అని నరేషుడుని అడుగుతారు.

అప్పుడునరేషుడు అసలు రహస్యాన్ని అందరి ముందు ఇలా చెప్తాడు...

శ్రీకృష్ణుడు ప్రతి రోజు రాత్రి పెసరకాయలు తినేవాడు.నేను లెక్క పెట్టి పెట్టే వాడిని.

శ్రీకృష్ణుడు తిన్న తర్వాత మళ్లీ పెసరకాయలను లెక్కపెట్టే వాడిని...

శ్రీ కృష్ణుడు ఎన్ని కాయలుఅయితే తింటాడో దానికి వెయ్యిరెట్లు సైన్యం చనిపోయేవారు.. అంటే

శ్రీకృష్ణుడు 50 పెసరకాయలు తింటే దానికి వెయ్యి రెట్లు అంటే 50 వేల మంది సైనికులు మరుసటి రోజు యుద్ధంలో చనిపోయేవారు.

దీనిని బట్టి నేను మిగతా వారికి భోజనం వండే వాడిని అని చెప్పాడు.

ఈ కారణం వల్ల ఏ రోజు కూడా భోజనం వృధా కాకుండా వండే వాడిని అని చెప్పాడు.

ఇది విని ఆ సభలోని వారందరూ కృష్ణలీలకు ముగ్ధలు అవుతారు.

ఈ కథ మహాభారత కథలలో ఒక అరుదైన కథ. కర్ణాటకలోని ఉడిపి జిల్లాలోని కృష్ణ మందిరంలో ఈ కథ ఇప్పటికీ వినిపిస్తూ ఉంటారు.

"హరిసర్వోత్తమ"- "వాయు ఉత్తమ"

## పశ్చిమాసియా యుద్ధాలపై విశాఖ పౌరుల ఆందోళన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం, ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఐక్యరాజ్యసమితి చొరవ చూపించాలని, సామరస్యంగా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఇస్కాఫ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ భవనంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఇస్కాఫ్ కార్యదర్శి జే వి ప్రభాకర్ మాట్లాడుతూ అణు యుద్ధం జరగడం వల్ల లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని, దాని ప్రభావం ఇప్పటికీ ఉందని జేవి ప్రభాకర్ అన్నారు. 1945 లో హీరోషిమా, నాగసాకి లో ఆగస్టు 6, 9 తేదీల్లో రెండు చోట్ల జరిగిన అణు బాంబు ప్రయోగం వల్ల ఒకచోట నాలుగు లక్షల మరోచోట రెండు లక్షల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. యుద్ధాలు జరగకుండా ఐక్యరాజ్యసమితి గట్టి ప్రయత్నం చేయాలన్నారు . ఇజ్రాయిల్ పాలిస్తీనా మధ్య జరుగుతున్న యుద్ధానికి అమెరికా కొమ్ముకాస్తుందని ఆరోపించారు దీనివల్ల లక్షలాదిమంది బాధితలు నిరాశ్రయులయ్యారన్నారు. ఇప్పటికీ వారంతా టెంటుల్లో నివసిస్తున్నారు అన్నారు .

ఆయుధ వ్యాపారం కోసమే యుద్ధాలను అమెరికా ప్రోత్సాహిస్తుందన్నారు.

ఉక్రెయిన్ రష్యా మధ్య యుద్ధం మొదలై రెండేళ్లు కావస్తుందని, ఎంతోమంది చిన్నారులు , మహిళలు మృత్యువాత పడ్డారని, ఆసుపత్రులు సైతం నేలమట్టం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాల వల్ల ఆర్థిక సంక్షోభం తలఎత్తి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారన్నారు లక్షలాదిమంది శరణార్థులుగా మారి శిబిరాల్లో జీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి అధ్యక్షులుబి . కళ్యాణ్ రావు ,గౌతమ్ బాబు సత్యనారాయణ, పలువురు యువకులు పాల్గొన్నారు.

## జాయింట్ పార్లమెంటరీ ప్యానెల్‌కు 21 మంది సభ్యులు



**న్యూఢిల్లీ:** వక్ఫ్ (సవరణ) బిల్లును పరిశీలించే జాయింట్ పార్లమెంటరీ ప్యానెల్ 21మంది సభ్యులను భాగం చేస్తూ లోక్‌సభ శుక్రవారం ఉదయం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ కమిటీలో రాజ్యసభ నుండి 10 మంది సభ్యులు ఎంపికయ్యారు. తదుపరి పార్లమెంట్ సెషన్ మొదటి వారంలో కమిటీ నివేదికను సమర్పించాల్సి వుంది. కేంద్ర మైనార్టీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వక్ఫ్ (సవరణ) బిల్లును లోక్‌సభ నుండి 21 మంది, రాజ్యసభ నుండి 10 మంది సభ్యులతో కూడిన జాయింట్ పార్లమెంటరీ ప్యానెల్‌కు పంపుతున్నట్లు తీర్మానం చేశారు.

ప్రతిపక్షాల నిరసనల మధ్య గురువారం కిరణ్ రిజిజు వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు, ముస్లిం మ్యాన్ వక్ఫ్ (రీపిల్) బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో వ్యతిరేకించడంతో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## ద్వారపూడి సోలార్ ప్లాంట్ పునరుద్ధరణకై కలెక్టర్ ఆదేశాలు

**విజయనగరం:** ద్వారపూడి గ్రామం జేఎన్టీయూ వద్ద కొండ పై నున్న సోలార్ ప్లాంట్ ను 15 రోజుల్లో పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. శుక్రవారం తన ఛాంబర్ లో సమావేశం ఏర్పాటు చేసి సోలార్ ప్లాంట్ పరిస్థితి పై కలెక్టర్ ఆరా తీశారు. నెడ్ కాప్ ఆధ్వర్యంలో 4.8 కోట్ల రూపాయల ఖర్చుతో 2017 లో ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, 10 సంవత్సరాల వరకు కాంట్రాక్టరే నిర్వహణ చూడవలసి ఉన్నదని అలాగే సంరక్షణ బాధ్యత కూడా వారిదేనని మున్సిపల్ కమీషనర్ మల్లయ్య నాయుడు కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం ప్యానెల్స్ అన్నీ పాడైపోయాయని, వాటిని పునరుద్ధరించడానికి కనీసం 2 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని నెడ్ కాప్ అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ప్లాంట్ ను నిర్లక్ష్యంగా వదిలేయడం వలన నష్ట జరిగిందని,



కాంట్రాక్టర్ కు, నెడ్ కాప్ అధికారులకు, వెంటనే నోటీస్లు జారీ చేయాలని, చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాత ఫైల్ తీసి నోటీస్లు జారీ చేయడం, టెండర్, అగ్రిమెంట్ కాపీలను వెంటనే సబ్మిట్ చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో మున్సిపల్ ఈ ఈ శ్రీనివాస రావు, నెడ్ కాప్ అధికారులు పాల్గొన్నారు.

### సెప్టెంబరు 1 నుండి ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖపట్నం గురజాడ కళాక్షేత్రంలో జరగనున్న ఏఐటియుసి జాతీయసమితి సమ్మేళనాలు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ కోరారు. శుక్రవారం ఉదయం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 10వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటలకు ముందుగా పార్వతీపురంలో ఎన్జీఓ సమావేశం మందిరంలో జిల్లా సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ,



ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుగత అశోక్, సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు హాజరు కానున్నారు. ఈ సమావేశంనకు జిల్లాలో వున్న ఆసుపత్రి కార్మికులు, హమాలీలు, మున్సిపల్ కార్మికులు పాల్గొనున్నారని కుమార్ తెలిపారు. సమావేశంలో జిల్లా చేతి వృత్తుల కార్యదర్శి సింహాద్రి దుర్గారావు, చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌చే గిరిజన సంక్షేమ వసతి గృహం తనిఖీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ జిల్లా కేంద్రంలోని ఎంవిపి కాలనీ ఉన్న గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ఉదయం కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి వసతులపై విద్యార్థుల. తో మాట్లాడారు . హాస్టళ్లలోని వసతుల పట్ల, అధికారులు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. బియ్యం స్టాక్ పాయింట్ ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతి రోజూ భోజన మెనూను కచ్చితంగా పాటించాలని లేకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. భోజనం నాణ్యతా విషయంలో కచ్చితంగా ఉండాలని, విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులకు విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, హాస్టల్ వార్డెన్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన అభ్యున్నతికి సహకరిస్తా : పార్వతీపురం కలెక్టర్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గిరిజనులంటే చాలా గొప్పవారని, అందుకే ఐక్యరాజ్యసమితి సైతం గిరిజనుల కోసం ఒక ప్రత్యేకమైన రోజును ప్రకటించిందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచమంతా తలెత్తుకొనేలా గిరిజనులు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమాయ్యాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, తోయక జగదీశ్వరి, రాష్ట్ర ఎస్.టి కమిషన్ చైర్మన్ డివిజి. శంకరరావు, జెసీ ఎస్.ఎస్.శోభిక, ఐటిడిఏ పిఓ ఎస్. సేధు మాధవన్ తో కలిసి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గిరిజన నేతలు ఘంటం దొర, మల్లు దొర తదితర విప్లవ పోరాట యోధుల చిత్రపటాలకు పూలాభిషేకం చేశారు. అనంతరం ఎస్.పి ఎస్.వి.మాధవ రెడ్డి, జెసీ, ఎంఎల్ఏలు, రాష్ట్ర ఎస్.టి కమిషన్ చైర్మన్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. అంతకముందు ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో గల అడవి తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అడవిలోని ప్రతి చెట్టుకు, పుట్టకు, పంటతో గిరిపుత్రులకు అనుబంధం ఉంటుందని, ప్రకృతితో కలిసి మమేకమై జీవిస్తున్న విధానమని కొనియాడారు. అయితే పరిస్థితులు దృష్ట్యా ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరగాలని, ఆ దిశగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదివేందుకు అనేక పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు పెట్టామని, అందులో విద్యను అభ్యసించి మన పిల్లలు ఐ.ఎ.ఎస్, డాక్టర్స్, ఇంజినీర్స్ కావాలని ఆకాంక్షించారు. జిల్లాలో విద్యా ప్రమాణాలు పెంచి, నాణ్యమైన విద్యతో పిల్లలు మంచి రంగాల్లోకి వెళ్లేలా చూస్తానని అన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని, ఆరోగ్యం బాగాలేక డోలీల ద్వారా వెళ్లే అవకాశం రాకుండా ఉండాలంటే రహదారులు అవసరమని అన్నారు. ఇందుకోసం రూ.200 కోట్ల ఖర్చుతో రహదారులకు ఆమోదం తెలిపామని, వెంటనే ఆ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. కొన్ని గ్రామాల్లో అనుసంధానం కాని రోడ్లు ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో విద్య, ఉపాధి అవకాశాలు తక్కువ కాకుండా చూడాల్సిన పరిస్థితి మనపై ఉందని, ప్రస్తుతం మహిళలు, యువకులు స్వయం ఉపాధితో ఎదిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. మహిళలకు మంచి ఆలోచన ఉంటే తమ కలలు సాకారం చేయడానికి ఐటిడిఏ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. గిరిజనులు మూఢనమ్మకాలను పారద్రోలాలని, బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆదివాసీ దినోత్సవం పండగ మాత్రమే కాదని, అవగాహన కోసమని అన్నారు. జిల్లాలో నాటు సారాను ప్రోత్సహించకుండా, వాటి పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజల్లో పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించేందుకు పారిశుధ్య పక్షోత్సవాలను నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. దోమతెరలను పంపిణీ చేశామని, వాటిని వినియోగించుకునేలా చూసుకోవలసిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. ప్రతి ఆడపిల్ల 18 ఏళ్ల వరకు చదువుకునేలా తల్లితండ్రులు బాధ్యత తీసుకోవాలని, వచ్చే ఏడాది ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున అలా చదివించే 10 మంది తల్లితండ్రులకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరీ మాట్లాడుతూ డా. బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తూ.చ అమలుచేసే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి అని కొనియాడారు. ఎన్నడూ చూడని అభివృద్ధి, చట్టసభల్లో గిరిజనులకు అత్యున్నత స్థానం కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. తరాలు మారిన గిరిజనుల తలరాతలు నిన్నటివరకు మారలేదని, ఇకపై మారబోతున్నట్లు చెప్పారు. వ్యవసాయం, ఉద్యానవన పంటల వైపు గిరిజనులను ప్రోత్సహిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని తెలుగు వారంతా గర్వపడేలా రాబోయే కాలంలో గిరిపుత్రులు అభివృద్ధి చెందుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. గిరిజనుల ఉద్యోగాలు వారికే వచ్చేలా కృషిచేస్తామని అన్నారు. అందరికీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర యస్.టి.కమిషన్ చైర్మన్ డి.వి.జి శంకరరావు మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సవాన్ని పండగ వాతావరణంలో కనుల పండుగల నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను గుర్తుచేసుకుంటూ ముందుకు తీసుకువెళ్లడమే ఈ ఉత్సవం



ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. దశాబ్ధాలుగా నిలిచిపోయిన గిరిపుత్రుల పనులను త్వరితగతిన చేపడతామని హామీ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ యస్.యస్.శోభిక మాట్లాడుతూ గిరిపుత్రులందరికీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం, ఐటిడిఏ ఎంతో శ్రమిస్తుందని గుర్తుచేశారు. జిల్లా యంత్రాంగం చొరవతో గిరిజనులకు మరింత మేలు జరుగుతుందని ఆమె ఆకాంక్షించారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యస్.సేధు మాధవన్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఈ ఉత్సవాలను నిర్వహించుకోవడం ఆనందదాయకమన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం ఐటిడిఏ ఎన్నో కార్యక్రమాలను అమలుచేస్తుందని అన్నారు. ఐటిడిఏ పరిధిలో విద్య, వైద్యం, మౌలిక వసతులు, వ్యవసాయం, ఉపాధిహామీ పథకాలు, వెలుగు, వాటర్ షెడ్ ప్రాజెక్టుల ద్వారా గిరిజనుల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు చెప్పారు. అటవీ హక్కుల చట్టం క్రింద 50వేల మంది గిరిజన రైతులకు భూపట్టాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. గిరిజన గ్రామాల్లో టెలీ కమ్యూనికేషన్ కొరకు 50 సెల్ టవర్లను ఏర్పాటుచేసేందుకు జిల్లా కలెక్టర్ ఆమోదించినట్లు తెలిపారు. అటవీ ఉత్పత్తులపై ఆదాయం పెంచేందుకు 64 మండల వికాస కేంద్రాలను ఏర్పాటుచేశామని, అనేక మందికి వ్యవసాయ పనిముట్లను అందించినట్లు చెప్పారు. వీటితో పాటు సురక్షిత గృహ నిర్మాణం, స్వచ్ఛమైన తాగునీరు, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు, అంగన్వాడీ కేంద్రాలు వంటి తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని, మరింత చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పిఓ వివరించారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఛాయాచిత్రం ప్రదర్శన ఏర్పాటు చేయగా, జిసీసీ, వ్యవసాయ - ఉద్యాన శాఖలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, డి ఆర్ డి ఎ, వైద్య ఆరోగ్య శాఖ తమ ప్రదర్శనలను ఏర్పాటు చేసారు. మత్స్య శాఖ, డిఆర్డిఎ, లబ్ధిదారులకు ఆస్తులను పంపిణీ చేశారు. గర్భిణీలకు సీమంతం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పోలీసు సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి, ఎ ఎస్పీ సునీల్ షరోన్, డిఆర్ఓ జి.కేశవనాయుడు,ఆర్డీఓలు కె.హేమలత, వి.వి. రమణ, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, గిరిజన ఆదివాసీ సంఘాల నాయకులు, గిరిజన ప్రజలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దోమలు, కీటకాలను తిప్పికొట్టే మొక్కలు



దోమలను తరిమికొట్టేందుకు రసాయనాలతో కూడిన ఉత్పత్తులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు. కొన్ని మొక్కలను ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. మొక్క యొక్క వాసన దోమలను తిప్పికొడుతుంది మరియు దోమల బెడద నుండి మనలను కాపాడుతుంది. దానికి ఏ మొక్కలను పెంచాలో తెలుసుకుందాం.

**తులసి** దోమలను, ఈగలను తరిమికొడుతుంది. దీనిని ఎండ ప్రదేశాలలో పెంచవచ్చు.

**క్యాట్‌మింట్ మొక్క** ఇతర మొక్కల కంటే 10 రెట్లు ఎక్కువగా దోమలను తిప్పికొడుతుంది.

దోమలు మనకు ఇబ్బంది కలిగించడమే కాకుండా అనేక వ్యాధులను కూడా వ్యాప్తి చేస్తాయి. మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలను వ్యాప్తి చేస్తాయి. ముఖ్యంగా వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. దోమలను తరిమికొట్టేం దుకు మనం చాలా రసాయనాలు ఉపయోగిస్తాం. ఈ రసాయనాలు మనకు అలర్జీని కలిగిస్తాయి. ఇది ఆస్తమా వంటి రోగులకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని కలిగిస్తుంది.

దోమలను తరిమికొట్టడానికి సాధారణంగా మస్కిటో కాయిల్స్, వేపరైజర్లు, దోమల నివారణ స్ప్రేలు మరియు క్రీములు ఉపయోగిస్తారు. కానీ ఇందులోని రసాయనాలు చర్మంపై చికాకు, ఎరుపు లేదా అలర్జీ వంటి సమస్యలను కలిగిస్తాయి. కాబట్టి దీనికి బదులుగా మీరు ఇంట్లో సుగంధ మొక్కలను ఉంచుకోవచ్చు. కొన్ని మొక్కలు దోమల నివారణ గుణాలను కలిగి ఉంటాయి.

**దోమలను తరిమికొట్టే మొక్కలు: సిట్రోనెల్లా గడ్డి:** సిట్రోనెల్లా గడ్డిని దోమలను తరిమికొట్టడానికి ఉపయోగి స్తారు. ఈ లెమన్‌గ్రాస్‌కు ప్రత్యేకమైన సువాసన ఉంటుంది. ఇది తోటలో లేదా ఇంట్లో పెంచవచ్చు. ఇది దోమలను తరిమికొట్టడానికి ఉపయోగిస్తారు.

**తులసి:** తులసికి ప్రత్యేకమైన సువాసన ఉంటుంది. తులసి దోమలు, ఈగలు వంటి కీటకాలను తరిమికొడుతుంది. సూర్యరశ్మి ఎక్కువగా ఉండే ప్రదేశాలలో దీనిని పెంచవచ్చు. దోమ కాటు నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి మీరు దాని ఆకులను మీ చర్మంపై రుద్దవచ్చు.

**బంతి పువ్వు:** బంతి పువ్వు యొక్క సువాసన కూడా దోమల వికర్షక లక్షణాలను కలిగి ఉంటుంది. కాబట్టి ఈ మేరిగోల్డ్ మొక్కను కిటికీ దగ్గర లేదా దోమలు ప్రవేశించే ప్రదేశాల దగ్గర ఉంచవచ్చు. ఇది దోమలను తరిమికొడుతుంది. ఈ మొక్కలను కుండీల్లో పెంచడం వల్ల డాబా ఇళ్లలో కూడా పెంచుకోవచ్చు.

**రోజ్మేరీ:** రోజ్మేరీ ఒక గొప్ప హెర్బ్ మాత్రమే కాదు, అద్భుత ీమైన దోమల వికర్షకంగా కూడా పనిచేస్తుంది. మీరు దీన్ని ఇంట్లో పెంచుకుంటే, దాని వాసన దోమలను తరిమికొడు తుంది. ఈ వాసనకు క్రిములు కూడా ఆకర్షితుడవవు.

**పుదీనా:** పుదీనా సహజ దోమల నివారిణిగా పనిచేస్తుంది. కాబట్టి పుదీనా ఆకులను చూర్ణం చేసి చర్మానికి రాసుకుంటే దోమలను తరిమికొట్టవచ్చు. పుదీనా సువాసనకు దోమలు ఆకర్షించబడవు. వంటగదిలో ఒక చిన్న ప్లాస్టిక్ కుండలో ఒక పుదీనా మొక్కను నాటవచ్చు మరియు ఎండ కిటికీ దగ్గర ఉంచవచ్చు. పుదీనా వాసనతో చిన్న దోమలను కూడా నివారించవచ్చు.

**మేరిగోల్డ్ పువ్వు**

**నెపెటా ప్లాంట్:** మొక్కలో బూడిద-ఆకుపచ్చ ఆకులు మరియు నెపెటలాక్టోన్ ముఖ్యమైన నూనె ఉన్నాయి. ఈ నూనె యొక్క సువాసన దోమలను తరి మికొట్టడానికి ఉపయోగిస్తారు. ఇది ఉపశమన మరియు ఆకలి ఉద్దీపనగా ఉపయోగించబడుతుంది.

**జెరేనియం మొక్క:** జెరేనియం మొక్క నిమ్మకాయ వాసన కలిగి ఉంటుంది. దీని సిట్రస్ సువాసన సహజంగా దోమలను తిప్పికొట్టడానికి సహాయపడుతుంది. జెరేనియంలో యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉన్నాయి.

**క్యాట్‌మింట్ ప్లాంట్:** ఇది ఇతర మొక్కల కంటే 10 రెట్లు ఎక్కువగా దోమలను తిప్పికొడుతుంది. ఈ క్యాట్‌మింట్ మొక్క దోమలకు వ్యతిరేకంగా పనిచేస్తుంది.

**అల్లియం మొక్క:** అల్లియం మొక్క యొక్క ఉబ్బెత్తు వాసన దోమలతో సహా అనేక తోట తెగుళ్ళను తిప్పికొట్టడానికి ఉపయోగించబడుతుం ది. కాబట్టి మీరు ఈ మొక్కను పెంచుకోవచ్చు.

**బీ పామ్ ప్లాంట్:** ఈ మొక్క దోమలు మరియు ఇతర కీటకాలను తిప్పికొట్టడానికి కూడా ఉపయోగి స్తారు. మీరు ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవచ్చు మరియు దాని నుండి ప్రయోజనం పొందవచ్చు.

**వెల్లుల్లి మొక్క:** వెల్లుల్లి యొక్క బలమైన వాసన దోమలను తిప్పికొడుతుంది. ఈ వెల్లుల్లి రసాన్ని చర్మంపై తేలికగా రుద్దడం వల్ల దోమలు

# ఒత్తిడి వల్ల కలిగే తలనొప్పికి టీ తో ఉపశమనం



నేటి కాలంలో తలనొప్పి సమస్య సర్వసాధారణమైపోయింది. చిన్నపిల్లలైనా, వృద్ధులైనా, వాతావరణం మారడం వల్లనో, అతిగా టీవీ లేదా ఫోన్ చూడడం వల్లనో లేదా ఇతర కారణాల వల్లనో అందరికీ తలనొప్పి మొదలవుతుంది. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఎదుర్కొనే తలనొప్పికి ఒత్తిడి కూడా ఒక ప్రధాన కారణం.

మీ ఆరోగ్యానికి హాని కలిగించే తరచుగా తలనొప్పి కారణంగా చాలా మంది నొప్పి నివారణ మందులు తినడం ప్రారంభిస్తారు. అటువంటి పరిస్థితిలో, మీరు కొన్ని ఇంటి నివారణల సహాయంతో తలనొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు. ఈ రోజు మేము మీ కోసం అటువంటి హెర్బల్ టీని తీసుకువచ్చాము, ఇది తాగడం వల్ల తలనొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. మీరు మీ ఆహారంలో ఈ హెర్బల్ టీలను కూడా చేర్చుకోవచ్చు, ఇది మీకు తలనొప్పి నుండి ఉపశమనం కలిగించడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**తలనొప్పికి సహజమైన టీ**

**1. లావెండర్ టీ:**

లావెండర్ టీలో ప్రశాంతత మరియు విశ్రాంతి గుణాలు ఉన్నాయి, ఇది తలనొప్పి నుండి ఉపశమనం పొందడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. లావెండర్ టీ మీ ఒత్తిడిని తగ్గించ డం ద్వారా బాగా నిద్ర పోవడానికి సహాయపడుతుంది.

**2. తులసి టీ:**

తలనొప్పి నుండి ఉపశమనం పొందడానికి తులసి టీ మీకు ఉత్తమ ఎంపిక అని నిరూపించవచ్చు. తులసిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు కండరాల సడలింపు ప్రభావాలు ఉన్నాయి, ఇవి తలనొప్పిని తగ్గించడంలో పని చేస్తాయి.

**3. పుదీనా టీ:**

పిప్పరమింట్ టీ తలనొప్పికి ఆయుర్వేద నివారణ. పుదీనాలో ఉండే లక్షణాలు మీ ఒత్తిడి స్థాయిని తగ్గించడంలో సహాయప డతాయి. అటువంటి పరిస్థితిలో, మీరు ఒత్తిడికి గురైనప్పుడు లేదా తలనొప్పిగా ఉన్నప్పుడు పుదీనా టీని త్రాగవచ్చు.

**4. అల్లం టీ:**

అల్లం టీ అంటే ఎవరికి ఇష్టం ఉండదు. అల్లం టీ మన అందరి ఇళ్లలో తయారు చేస్తారు. కానీ ఈ అల్లం టీ మీ తలనొప్పి నుండి ఉపశమనం కలిగించడానికి కూడా పని చేస్తుంది. మీకు కూడా తలనొప్పి ఉంటే, పెయిన్ కిల్లర్ తీసుకునే ముందు ఒకసారి అల్లం టీ తాగండి. తలనొప్పి నుంచి ఉపశమ నం పొందవచ్చు.

**5. చమోమిలే టీ:**

చమోమిలే టీ మీ తలనొప్పిని క్షణాల్లో మాయం చేస్తుంది. చమోమిలేలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మరియు స్ట్రెస్-రిలీవింగ్ గుణాలు ఉన్నాయి, ఇవి ఒత్తిడి వల్ల వచ్చే తలనొప్పి నుండి ఉపశమనం పొందుతాయి.

# సొరకాయ ఎవరికి మంచిది? ఎవరికి చెడ్డది?



సొరకాయ. పొడవుగా ఉండే సొరకాయలు, కుదిమట్టంగా ఉండే అనపకాయలు రెండూ ఒకే గుణాన్ని కలిగివుంటాయి. ఎక్కువగా సొరకాయ కూరను తింటుంటే ఆరోగ్యం వృద్ధి చెందుతుంది. సొరకాయతో కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాము.

సొరకాయ శరీరానికి చల్లదనాన్నిస్తుంది, శరీరంలోని అధిక వేడిని బయటకు పంపి మనకు మేలు చేస్తుంది.

సొరకాయ మెదడు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.

నువ్వుల నూనెతో సొరకాయ వేపుడు చేసుకుని తింటే నిద్రలేమి సమస్యను అధిగమించవచ్చు.

మూత్రనాళ జబ్బులకు, మలబద్ధక, కాలేయ సమస్యలు ఉన్నవారికి సొరకాయ చాలా మంచిది.

హృదయ వ్యాధులన్నింటికి సొరకాయ కూర మంచి ఆహారం.

సొరకాయ కూరకి శొంఠి పొడిని గానీ, మిరియాల పొడిని గానీ కలిపి తీసుకునే వారికి జలుబు చేయదు. ముదురు సొర గింజలను వేయించి, కొంచెం ఉప్పు, ధనియాలు, జీలకర్ర కలిపి నూరి అన్నంలో కలిపి తింటే పురుషులకు మంచిది.

# సీమ చింతకాయలు కనిపిస్తే వెంటనే తినండి!



మనకు కొన్ని రకాల పండ్లు, కూరగాయలు కాలాల అనుగుణం గా లభ్యమవుతూ ఉంటాయి. అలా సీజనల్‌గా దొరికే వాటిని తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉంటా యి. కాలానుగుణంగా లభించే వాటిలో సీమ చింతకాయలు కూడా ఒకటి. ఒకప్పుడు పల్లెటూళ్ల లో ఎక్కువగా లభించే సీమ చింతకాయలు ఇప్పుడు పట్టణాల్లోనూ పండ్ల మార్కెట్లు, అక్కడక్కడా తోపుడు బండ్లపై అమ్మకానికి కనిపిస్తున్నాయి. అలా మీకు కూడా ఇవి గనుక కనిపిస్తే అస్సలు మిస్ చేయకుండా తినండి. తీపి, వగరు రుచిని కలిగి ఉండే ఈ సీమ చింతకాయలను తినడం వల్ల ఆరోగ్యక రమైన లాభాలు చాలా ఉన్నాయి.

సీమ చింతకాయలు రుచికి తీపి, వగరుగా ఉంటాయి. చాలామంది వీటిని ఇష్టంగా తిం టారు. సీమ చింతకాయలను జంగిలం జిలేజి అని కూడా పిలుస్తారు.

మధ్య వేసవి కాలం నుంచి వర్షాకాలం ముగిసేవరకూ లభించే ఈ కాయల్లో పీచు పదార్థం, ప్రొటీన్లు ఎక్కువగా కొవ్వులు తక్కువగా ఉంటాయి.

సీమ చింతకాయల్లో విటమిన్లు B1, B6, A, C కూడా ఉంటాయి. విటమిన్ C శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రక్తాన్ని కూడా శుద్ధి చేస్తాయి.

సీమ చింతకాయలు తినడం వల్ల శరీరానికి అవసరమయ్యే ప్రొటీన్లు అందుతాయి. అలాగే వీటిలో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని మెరుగుపరుస్తాయి.

సీజనల్‌గా లభించే సీమ చింతకాయలను తినడం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి. ఎక్కువసేపు నమిలి తింటాం కాబట్టి దంతాలు కూడా శుభ్రపడతాయి.

గర్భిణీ స్త్రీలు, బాలింతలకు సీమ చింతకాయలు సరైన పోషకాహారం. గర్భిణీ స్త్రీలలో మలబద్ధకం సమస్యను తగ్గిస్తాయి.

సీమ చింతకాయలు తినడం వల్ల నాడీమం డల వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. రక్తనాళాలు కూడా చక్కగా పనిచేస్తాయి. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచి కంటిచూపును పెంచుతాయి.

బరువు తగ్గాలనుకునేవారికి.. సీమచింతకా యలు మంచి స్నాక్. ఇవి తింటే కడుపు నిండిన భావన కలిగి చిరుతిళ్లు తినాలన్న కోరిక తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిల్ని అదుపులో ఉంచడంతో పాటు ఒత్తిడి, ఆందోళన సమస్యల్ని కూడా తగ్గిస్తాయి.

# పారిజాత ఆకులతో కీళ్ల నొప్పులకు స్వస్తి



కొంచెం దూరం నడవగానే మోకాళ్లలో నొప్పి వస్తోందా? అయితే అది ఆర్థరైటిస్ సమస్య కావొచ్చు. అది తీవ్రం కాకముందే జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఒక్కసారి కీళ్లనొప్పులు మొదలైతే వస్తూనే ఉంటాయి. అవి రాకుండా జాగ్రత్తపడటం చాలా అవసరం. ఆర్థరైటిస్‌కు వయసుతో సంబంధం లేదు. ఇప్పుడు తినే ఆహార లోపం కారణంగా కూడా యుక్తవయసు వారికీ ఆర్థరైటిస్ సమస్య వస్తుంది. ఇందులో రకాలున్నా లక్షణాలు మాత్రం ఒకరకంగానే ఉంటాయి. కీళ్లనొప్పులు, ఎముకల నొప్పులు, ఎక్కువ సేపు నిలబడలేకపో వడం, నడవలేకపోవడం కొందరికైతే అడు గుతీసి అడుగువేయడం కూడా నరకంగా ఉంటుంది. ఆర్థరైటిస్ సమస్య ఉన్నవారికి మన ఇంట్లోనే ఉన్న పారిజాత ఆకులతో అద్భుతమైన వైద్యం చేయొచ్చు.

పారిజాత వృక్షాన్ని దైవ వృక్షంగా భావిస్తారు. సాధారణంగా కిందపడిన పువ్వులు పూజకు పనికిరావని అంటారు. కానీ పారిజాత వృక్షం నుంచి వచ్చే పువ్వులు కిందపడితేనే పూజకు వాడాలి. దీనివెనుక ఒక పురాణ కథ కూడా ఉంది. ఆ విషయం పక్కన పెడితే కీళ్లనొప్పులను తగ్గించ డంలో పారిజాత ఆకులు ఎంతో ఉపయోగ పడుతాయి.

**కీళ్ల నొప్పులకు చెక్**

పారిజాత ఆకులు 6-7 తీసుకుని శుభ్రంగా కడిగి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ పేస్ట్ ను ఒక గ్లాస్ నీటిలో కలిపి ఒక గిన్నెలో పోసి అరగ్లాసు అయ్యే వరకూ మరగనివ్వాలి. అలా వచ్చిన కషాయాన్ని రాత్రంతా అలాగే ఉంచి మరుసటి రోజు ఉదయం పరగడుపునే తాగేయాలి. ఇలా నెల రోజులపాటు చేస్తే కీళ్లలో నొప్పులు తగ్గుతాయి. పారిజాత ఆకులలో ఉండే జిగురు కషాయం ద్వారా శరీరంలోకి వెళ్లి మోకాలిలో అరిగిపోయిన కీళ్లపై పనిచేస్తుంది. దీంతో కీళ్ల నొప్పులతో కాస్త ఉపశమనం లభిస్తుంది.

అలాగే కొబ్బరి నూనెలో 5-6 చుక్కల పారిజాత నూనె వేసి కీళ్ల నొప్పులు ఉన్న చోట కాసేపు మర్దనా చేయాలి.ఇలా కొన్ని రోజుల పాటు చేస్తే నొప్పులు తగ్గుముఖం పడతాయి.

# డ్రై ఫ్రూట్స్‌కు ప్రత్యామ్నాయాలు



డ్రై ఫ్రూట్స్. ఈమధ్య చాలామంది డ్రైఫ్రూట్స్ తింటున్నారు. దీనితో వాటి ధరలు కూడా పెరిగిపోతున్నాయి. డ్రైఫ్రూట్స్ కొనలేనివారు వాటికి బదులుగా చౌకైనవి తినవచ్చు. అవేమిటో తెలుసుకుందాము.

**వేరుశెనగలు-** బాదంపప్పుకు బదులు వేరుశెనగ తినవచ్చు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, సెరోటోనిన్, ఐరన్, కాల్షియం, జింక్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.

**అరటిపండు-** అరటిపండు కూడా ఖర్జూరం వలె పోషకమైనది. అరటిపండులో ఫైబర్, సోడియం, ఫాస్ఫరస్, పొటాషియం, కాల్షియం ఉంటాయి. పుచ్చకాయ గింజలు- జీడిపప్పులాగే పుచ్చకాయలో కూడా పోషకాలు పుష్కలం. ఐరన్, క్యాల్షియం, ప్రొటీన్లు దీని గింజల్లో ఉంటాయి.

లిన్సీడ్- పిస్తాపప్పులకు బదులుగా లిన్సీడ్ తినండి. ఇందులో కొవ్వు, పీచు, ప్రొటీన్, ఫైటోకెమికల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.

శెనగలు- మీరు గ్రాము ఎండుద్రాక్షకు బదులుగా వీటిని తినవచ్చు. ఎండుద్రాక్షలో లాగానే ఇందులోనూ చాలా కేలరీలు ఉంటాయి.

**పొద్దుతిరుగుడు విత్తనాలు-** వాల్‌నట్‌లకు బదులుగా పొద్దుతిరుగుడు విత్తనాలను తినండి. ఇందులో మాంగనీస్, కాపర్, ఫోలిక్ యాసిడ్, ఒమేగా-3 ఉంటాయి. సోయాబీన్ - బాదం, వాల్‌నట్‌లకు బదులుగా ఇవి తినండి. ఇందులో ప్రొటీన్లు, బి విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి.

# బెల్లం, శనగలు కలిపి తినండి ఆరోగ్యంగా ఉండండి



మన శరీరం బలంగా ఉండాలంటే ప్రొటీన్లు, కాల్షియం, ఐరన్, మినరల్స్ ఉన్న ఆహారం తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇవన్నీ కూడా మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. అయితే బెల్లంతో ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. శెనగలు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శనగల్లో ప్రొటీన్, కాల్షియం, మెగ్నీషియం, వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, మెగ్నీషియం లభిస్తాయి. అయితే ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే ఎన్నో వ్యాధులకు చెక్ పెట్టవచ్చు.

**జీవక్రియను పెంచడంలో:** ప్రతిరోజూ ఉదయం శనగలు, బెల్లం కలిపి తింటే కండ రాలు దృఢంగా మారుతాయి. వ్యాయా యం చేసే వారు, జిమ్‌కు వెళ్లేవారు వీటిని తప్పనిసరిగా తీసుకోవాలి. ఎందుకంటే బెల్లంలో పొటాషియం పుష్కలంగా ఉండడం వల్ల జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**బరువు తగ్గుతారు:** ప్రస్తుతం చాలా మంది ఎదుర్కొంటున్న సమస్యలు అధికబరువు, ఊబకాయం. బరువు తగ్గడానికి ప్రయత్ని స్తున్న వారికి శనగలు, బెల్లం దివ్యౌషధం లాం టివి. వీటిని రోజువారీ ఆహారంలో తీసుకుంటే బరువు తగ్గుతారు. ప్రతిరోజూ 100గ్రాముల శనగలను ఆహారంలో తీసుకుంటే శరీరానికి 19 గ్రాముల ప్రొటీన్ అందుతుంది.

**ఎసిడిటిని దూరం చేస్తుంది:** ప్రస్తుత కాలంలో చాలామంది ఎసిడిటి సమస్యతో భాదపడుతున్నారు. ఎసిడిటి సమస్యను తగ్గించాలంటే బెల్లం, శనగలు ప్రభావవం తంగా పనిచేస్తాయి. ఇవి మీ జీర్ణశక్తిని బలం గా ఉంచుతాయి. శనగల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. ఈ సూపర్ ఫుడ్ డైజెస్టివ్ ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తాయి.

**జ్ఞాపకశక్తి పెరుగుతుంది:** వీటిని డైట్ లో చేర్చుకుంటే జ్ఞాపకశక్తికి పెరుగుతుంది. ఇది శరీరంలో సెరోటోనిన్ అనే హార్మోన్‌ను మెరుగుపరుస్తుంది. దీంతో మీ మెదడు పనితీరు బాగా పెరుగుతుంది. అంతేకాదు ఒత్తిడి కూడా తగ్గుతుంది.

**దృఢమైన దంతాల కోసం:** శనగలు , బెల్లం కలిపి తింటే ఎముకలు, దంతాలు బలంగా ఉంటాయి. వీటిలో ఉండే భాస్వరం దంతాలను బలపరుస్తుంది. 10 గ్రాముల బెల్లం 4 మిల్లీగ్రాముల భాస్వరం, 100 గ్రాములకు 168 మిల్లీగ్రాముల లభిస్తుంది.

**గుండె జబ్బులను నయం చేస్తాయి:** గుండె సంబంధిత సమస్యలను నయం చేయడంలో శనగలు, బెల్లం ఎంతగానో సహాయపడతా యి. అధిక రక్తపోటును నియంత్రించ డంలో ఉపయోగపడతాయి. శనగల్లో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. కాబట్టి వీటిని ప్రతిరోజూ ఆహారంలో చేర్చుకోవడం మంచిది.

**రక్తహీనత దూరమవుతుంది:** రక్తం రక్తహీనత సమస్యతో బాధపడుతుంటే శెనగలు, బెల్లం కలిపి తినవచ్చు. ఈ రెండూ ఐరన్ పుష్కలం గా ఉన్న కారణంగా రక్తంలో ఆక్సిజన్, ఎర్ర రక్త కణాలను పెంచి శరీరంలో రక్తహీనతను దూరం చేస్తుంది.

# డైట్ లో ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్మన్‌పై సదస్సు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ కళాశాల నందు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఇంటిగ్రేటెడ్ (అంబుడ్స్మన్) మీద అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా విచ్చేసిన పీ జయలక్ష్మి మేనేజర్ ఆర్బిఐ హైదరాబాద్ వినియోగదారులు ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడం ఎవరికి ఫిర్యాదు చేయాలి దీని మీద ఫిర్యాదు చేయాలో ఫిర్యాదు ఎన్ని రోజుల్లో చేయాలి అంబుడ్స్మన్ అంటే అసలు ఏమిటో క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు తదుపరి కోటక్ మహేంద్ర బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ కె విజయకుమార్ గారు మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవలు కస్టమర్లు సేవలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు గారు మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా క్రెడిట్ కార్డు మరియు డెబిట్ కార్డులు వినియోగిస్తున్నారు అని వాటి మీద ఎక్కువగా అవగాహన అవసరమని చెప్పారు తదుపరి కళాశాల చైర్మన్ అయిన దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులు ఫైనాన్స్ స్పెషలైజేషన్ తీసుకున్నప్పుడు తప్పనిసరిగా బ్యాంకింగ్ గురించి సైబర్ క్రైమ్ గురించి యాప్స్ గురించి డిజిటలైజేషన్ గురించి ఈ నెట్ బ్యాంకింగ్ గురించి మొబైల్ ఫోన్ కు తప్పుడు మెసేజ్ వస్తే వాటికి సంబంధించి లింక్ క్లిక్ చేయవద్దని విద్యార్థులకు సూచించారు. తరువాత ఎంబీఏ విభాగాధిపతి అయిన డాక్టర్ రామ్ కుమార్ మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులకు బిజినెస్ క్లబ్ నిర్వహిస్తున్నామని దాని ద్వారా స్కిల్స్ పెంచుకోవచ్చని దాని ద్వారా బ్యాంకుల్లో మేనేజర్ ఉద్యోగ అవకాశాలు ఇప్పిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంబీఏ అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# టీటీడీ ఉద్యోగులకు ఎంపీ గురుమూర్తి మద్దతు



టీటీడీలో పని చేస్తున్న దాదాపు 50 మందికి పైగా ఇంజినీరింగ్, ఇతర శాఖల ఉద్యోగులకు స్టేట్ విజిలెన్స్ విభాగం షోకాజ్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని తిరుపతి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మద్దిల గురుమూర్తి అన్నారు. ఇది ఉద్యోగస్తుల్ని బెదిరించడమే అని ఆయన పేర్కొన్నారు. తక్షణం ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులెవరూ ఆందోళన చెందొద్దని, మీ పార్లమెంట్ సభ్యుడిగా ఎల్లవేళలా అండగా వుంటానని ఆయన భరోసా ఇచ్చారు.

టీటీడీ ఉన్నతాధికారులు, కూటమి ప్రభుత్వం ఉద్యోగుల వేధింపు విధానాల్ని మానుకోకపోతే పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లడానికి కూడా వెనుకాడనని ఆయన హెచ్చరించారు.

**ఎవరిపై కోపంతో ఎవర్ని వేధిస్తున్నారు?**

రాజకీయంగా ప్రత్యర్థులమైన తమపై కోపంతో, ఉద్యోగుల్ని వేధించడం హేయం అని ఆయన అన్నారు. నెల రోజులుగా విజిలెన్స్ విభాగం టీటీడీలో అణువణువునా శోధించారన్నారు. అయినప్పటికీ కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయారని ఆయన అన్నారు. ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం విజిలెన్స్ అధికారులు టీటీడీ ఉద్యోగుల్ని అవమానించేలా, కించపరిచేలా నోటీసులు ఇచ్చారన్నారు. శ్రీవారి దర్శనానికి వచ్చే కోట్లాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలతో నడుస్తున్న సంస్థ టీటీడీ అని అన్నారు. ఇందుకు కారణం ఉద్యోగుల నిబద్ధతే అని ఆయన ప్రశంసించారు.

వారి సేవల్ని దృష్టిలో పెట్టుకుని మా నాయకుడు భూమన కరుణాకరరెడ్డి టీటీడీ చైర్మన్‌గా దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల ఇళ్ల స్థలాల కల నెరవేర్చిన ఘనత తమ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. అలాగే చిరు ఉద్యోగులకు జీతాలు పెంచి, వారికి న్యాయం చేశారని ఆయన తెలిపారు. అయినప్పటికీ టీటీడీ ఉద్యోగుల్లో మెజార్టీ ఓటర్లు కూటమికి ఏదో ఆశించి అండగా నిలిచిన పుణ్యానికి బహుమానంగా వేధింపులు ఇస్తారా? అని ఆయన నిలదీశారు.

**టీటీడీ ఉద్యోగులకు అండగా వుంటా**

కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో అనూహ్యంగా వేధింపులను ఎదుర్కొంటున్న టీటీడీ ఉద్యోగులకు అండగా వుంటానని, ఎవరూ భయపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇప్పటికైనా టీటీడీ, ప్రభుత్వ తీరు మారకపోతే పార్లమెంట్‌లో గళమెత్తుతానని ఆయన హెచ్చరించారు.

# క్విట్ ఇండియా ఉద్యమం

09 ఆగస్టు, 1942/శ్రీ గణేశ



ముంబైలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో మహాత్మా గాంధీ ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన సంఘటన జరిగిన సరిగ్గా పదిహేనేళ్ల తర్వాత గాంధీజీ పిలుపు మేరకు 1942 ఆగస్టు 9న ఇది దేశవ్యాప్తంగా ఏకకాలంలో ప్రారంభమైంది. ఇది భారతదేశాన్ని విముక్తి చేయడానికి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు ఉద్యమం.

08 ఆగస్టు 1942 సాయంత్రం బొంబాయిలో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ యొక్క బొంబాయి సమావేశానికి బ్రిటీష్ క్విట్ ఇండియా అని పేరు పెట్టారు. గాంధీజీని తక్షణమే అరెస్టు చేసినప్పటికీ, దేశవ్యాప్తంగా యువజన కార్యకర్తలు సమావేశాలు మరియు విధ్వంసక చర్యల ద్వారా ఉద్యమాన్ని కొనసాగించారు. కాంగ్రెస్‌లో, జయప్రకాష్ నారాయణ్ వంటి సోషలిస్టు సభ్యులు భూగర్భ ప్రతిఘటన కార్యకలాపాల్లో అత్యంత చురుకుగా ఉండేవారు. పశ్చిమాన సతారా మరియు తూర్పున మేదినీపూర్ వంటి అనేక జిల్లాల్లో స్వతంత్ర ప్రభుత్వాలు మరియు ప్రతి-ప్రధానాలు స్థాపించబడ్డాయి. తిరుగుబాటును అణచివేయడానికి ప్రభుత్వానికి ఒక సంవత్సరం కంటే ఎక్కువ సమయం పట్టినప్పటికీ, బ్రిటిష్ వారు ఉద్యమం పట్ల చాలా కఠినమైన వైఖరిని తీసుకున్నారు.

: ఇది భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చివరి అతిపెద్ద ఉద్యమం అని నమ్ముతారు, ఇందులో భారతీయులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చాలా చోట్ల సమాంతర ప్రభుత్వాలు కూడా ఏర్పడ్డాయి, స్వాతంత్ర్య సమరయోధులు అండర్ గ్రౌండ్ లో పోరాడారు.

జులై 14, 1942న, వార్ధాలోని కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ 'బ్రిటీష్ క్విట్ ఇండియా ఉద్యమం' తీర్మానాన్ని ఆమోదించింది మరియు దాని బహిరంగ ప్రకటనకు ముందు, ఆగస్టు 1న అలహాబాద్ (ప్రయాగ్‌రాజ్)లో తిలక్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. 08 ఆగష్టు 1942 న, బొంబాయిలోని గ్వాలియా ట్యాంక్ గ్రౌండ్‌లో అఖిల భారత కాంగ్రెస్ సమావేశం జరిగింది మరియు లిక్విట్ ఇండియా ఉద్యమంలి తీర్మానం ఆమోదించబడింది. భారతదేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలంటే భారతదేశంలో బ్రిటిష్ పాలనను తక్షణమే అంతం చేయాల్సిన అవసరం ఉందని ఈ తీర్మానంలో ప్రకటించారు.

క్విట్ ఇండియా ఉద్యమాన్ని ఆగస్టు విప్లవం అని కూడా అంటారు. ఈ ఉద్యమం యొక్క లక్ష్యం భారతదేశం నుండి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అంతం చేయడం. గాంధీజీ పిలుపు మేరకు 1942 ఆగస్టు 9న భారత స్వాతంత్ర్య పోరాటంలో ఘటన జరిగిన సరిగ్గా పదిహేనేళ్ల తర్వాత ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా ఏకకాలంలో ప్రారంభమైంది.

# మహేష్ బాబు జన్మదిన సందర్భంగా అన్నసమారాధన




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ సినీనటుడు ప్రిన్స్ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా అనకాపల్లి పట్టణ మహేష్ బాబు ఫాన్స్ ఆద్వర్యంలో అనకాపల్లి సత్యనారాయణ థియేటర్లో పేదలకు భారీ అన్నదాన కార్యక్రమం చేసారు.. పట్టణ అధ్యక్షుడు పీలా రాజేష్ ,బొచ్చు శ్రీనివాసరావు,కాండ్రేగులశ్రీను,అల్లమాధవరావు, సాయి ఆద్వర్యంలో థియేటర్ అధినేత కొణతాల రామలింగ స్వామి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అలాగే మహేష్ బాబు ఫ్యాన్స్ టీం ఆద్వర్యంలో పుట్టిన రోజు కేక్ కట్ చేసి అభిమానులకి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో దొడ్డి అప్పారావు పూడిరాజు, లొవరాజు, సతీష్, శివ , షరీఫ్, గణేష్, రాజు, కుమార్, రెడీ, సాయి ప్రసాద్, రాజునాని, మోహన్, సాయి, శివ, నవీన్, ప్రిన్స్ నాని, నాని ఉపేంద్ర తదితరులు పాల్గొని భారీఎత్తున బాణాసంచా వెలిగించి వేడుకలు జరుపుకున్నారు..ఈ కార్యక్రమం లో అంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు పి.చందు ప్రత్యేక అతిది గా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ..సినిమా ఇండస్ట్రీ లో వివాదాలకు దూరంగా,అందరూ అభిమానించే హీరో గా మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న హీరో గా మహేష్ బాబు నిలిచారని..అలాగే వేలాదిమంది చిన్న పిల్లలకు కొన్ని కోట్ల రూపాయల ఖర్చు తో తన సొంత నిది తో గుండె ఆపరేషన్ లు చేస్తున్న ఒకే ఒక్క హీరో మహేష్ అని కొనియాడారు. వారసత్వ హీరోగా ఇండస్ట్రీ కి వచ్చినా తనకు తానుగా ఇండస్ట్రీ లో సొంత మార్కెట్ నీ ఏర్పాటు చేసుకొని కోట్లాదిమంది అభిమానులకి అభిమాన హీరో అయ్యారు అని అంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు చందు అన్నారు..

ఈ కార్యక్రమానికి సహకరించిన పీలా శ్యామ్ గణేష్ ,భీసెట్టీ జగన్,దాడి ఈశ్వరరావు లకు అభిమానులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కొమ్మాదిలో 'ఫిన్వెస్కో' మరో కార్యాలయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని కొమ్మాదిలో 'ఫిన్వెస్కో క్యాపిటల్ (ఎన్‌బీఎఫ్‌సీ) మరో నూతన కార్యాలయం ప్రారంభించింది. సంస్థ ఎండీ జక్కంపూడి రవీంద్ర శుక్రవారం ఈ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడారు. అతిథులుగా సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఆర్.స్కైలాబ్, శ్రీకర మ్యాక్స్ డైరెక్టర్ వీవీ గణపతి, ఫిన్వెస్కో జీఎంలు టి.జగన్‌మోహన్, ఎస్ఎం బాషా, క్లస్టర్ హెడ్ బి.తిరుపతిరావు తదితరులు హాజరయ్యారు. రవీంద్ర మాట్లాడుతూ తిరుపతిలో మరో కొత్త కార్యాలయం ప్రారంభిస్తున్నామని, పెట్టుబడిదారులకు ఇదే ఆహ్వానమన్నారు. అంతేకాకుండా తమ సంస్థ అందిస్తున్న ప్రత్యేక సదుపాయాల్ని ఆయన క్షుణ్ణంగా వివరించారు. స్కైలాబ్ మాట్లాడుతూ ఆర్‌బీఐ సర్టిఫికెట్ పొందామని, కేంద్ర కార్యాలయం హైదరాబాద్‌లో ఉండగా, దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ తమ శాఖల్ని విస్తరిస్తున్నామన్నారు. సంస్థ డైరెక్టర్ రాకేష్ అలమంద ఆధ్వర్యంలో 13నెలల వ్యవధిలోనే 10వేల మంది మహిళలకు వ్యాపార రుణాల్ని అందజేశామని, మరో 25శాఖల్ని ప్రారంభించి 17వేల సముదాయాలకు రూ.50కోట్ల రుణాల్ని మంజూరు చేసే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. మిగతా అతిథులు మాట్లాడుతూ ఎంతోమంది నిరుద్యోగులకు తాము ఉపాధి కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఎంలు ఎస్.రాము, సీహెచ్ శ్రీనివాసరావు, సిబ్బంది వి.దుర్గా ప్రసాద్, పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నూకాంబిక ఆలయంలో వరలక్ష్మీ వ్రత పూజలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకంబిక ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా బాలాలయంలో సామూహిక వరలక్ష్మీదేవి వ్రతాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలభక్తులు పూజలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని పర్యవేక్షించిన బండారు ప్రసాద్ మాట్లాడుతూ శ్రావణమాసం నాలుగు శుక్రవారం కూడా ఆలయ మండపంలో సామూహిక వరలక్ష్మి దేవి వ్రతాలు జరుగుతాయనీ తెలిపారు.

# ఘనంగా హీరో మహేష్ బాబు జన్మదినం

## జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కృష్ణా, మహేష్ బాబు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో జరిగిన మహేష్ బాబు 49వ జన్మదిన వేడుకలకు దక్షిణ మాజీ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త వాసు పల్లి గణేష్ కుమార్ హాజరయ్యారు.

విశాఖసిటీ కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కళ ప్రపూర్ణ డాక్టర్ పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ తనయుడు మహేష్ బాబు జన్మదిన వేడుకలు పురస్కరించుకుని వాసుపల్లి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కటింగ్ చేసి అభిమానులకు తినిపించారు.

అనంతరం అభిమానులు రక్తదానం చేశారు. వారిని వాసుపల్లి గణేష్ కుమార్ అభినందిస్తూ కృష్ణ మహేష్ బాబును ఉద్దేశించి మాట్లాడారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు వన్నెతెచ్చిన కృష్ణ సినిమాలు చూస్తూ పెరగానని, తన ప్రతి విజయానికి ఇన్స్పిరేషన్ కృష్ణ అని, అటు వంటి మహనీయుడు కొడుకుగా మహేష్ బాబు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమన్నారు. చిన్నపిల్లల గుండే ఆ నుండి గ్రామాలు దత్తత తీసుకునే వరకు నిస్వార్థ సేవలు అందిస్తున్న మహేష్ బాబు ఫ్యాన్స్ గా ఉండడం అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖసిటీ కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని సెవెన్ హిల్స్ సిబ్బంది ఆందోళన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** క్విట్ ఇండియా రోజు సందర్భంగా శుక్రవారం నగరంలోనీ రాక్ డేల్ లే అవుట్ వద్ద గల 7 హిల్ హాస్పిటల్ కార్మిక నాయకుడు నూకరాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. నూకరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకు వచ్చి కార్మికుల బతుకులతో అనుకుంటున్నారు అని వెంటనే 4 లేబర్ కోడ్ లు రద్దు చెయ్యాలి అని దీన్ని ఆసరాగా తీసుకుని 7hills యాజమాన్యం అబద్ధపు షోకాజ్ నోటీసులు ఇస్తుంది అని తెలియచేశారు ఈ కార్యక్రమంలో నాయకులు నాయడు పుష్ప బాల, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమజంట ఆకస్మిక మరణంపై అనుమానాలు

ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ యువ జంట కాళ్ల పారాణి ఆరకముందే జీవితాన్ని ముగించేసింది. పెళ్లైన గంటల వ్యవధిలోనే ఘర్షణ పడి ఇద్దరూ కత్తిపోట్లకు గురై కన్నుమూశారు. కర్ణాటక రాష్ట్రం కోలార్ గోల్డ్ ఫీల్డ్‌లోని చంబరసనహళ్లి గ్రామంలో ఈ విషాదం చోటుచేసుకుంది. చిత్తూరు జిల్లా కుప్పం సమీపంలోని సంతూరుకు చెందిన నవీన్ (26), కర్ణాటకలోని కోలూరు జిల్లా కేజీఎఫ్ తాలూకా బైనేహళ్లికి చెందిన లిఖిత (22) కొంత కాలం ప్రేమించుకున్నారు. వీరి ప్రేమను పెద్దలు అంగీకరించడంతో ఇరు కుటుంబాల బంధు మిత్రుల సమక్షంలో ఈ నెల 7వ తేదీ (బుధవారం)న కేజీఎఫ్ పట్టణంలోని కల్యాణ మండపంలో ఇద్దరూ ఒక్కటయ్యారు. అనంతరం తమ బంధువులతో నూతన దంపతులు కొద్దిసేపు సరదాగా గడిపారు. ఆ సాయంత్రం లిఖితతో పాటు ఆమె తల్లిదండ్రులను అదే గ్రామంలో ఉన్న తన బంధువులను నవీన్ తన ఇంటికి తీసుకువెళ్లాడు. అక్కడ ఓ గదిలో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో నూతన దంపతులు ఘర్షణ పడ్డారు. ఆ వివాదం తీవ్ర స్థాయికి చేరడంతో లిఖితపై నవీన్ కత్తితో దాడి చేశాడు. గదిలో నుంచి పెద్దగా అరుపులు వినపడడంతో కుటుంబ సభ్యులు తలుపులు బద్దలు కొట్టి లోపలకు వెళ్లి చూసి నిర్ఘాంతపోయారు. లిఖిత అప్పటికే రక్తపు మడుగులో పడి మృతి చెందగా నవీన్ కూడా తీవ్ర గాయాలపాలై పడి ఉన్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు నవీన్‌ను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం అతడు మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రేమించి ఇష్టపూర్వకంగా వివాహం చేసుకున్న నవ దంపతులు కాళ్ల పారాణి ఆరకముందే ఘర్షణ పడి మృతి చెందడాన్ని ఇరు కుటుంబాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. వధువు లిఖితపై కత్తితో దాడి చేసిన వరుడు నవీన్.. ఆ తర్వాత ఆత్మహత్యాయత్నం చేసుకుని ఉంటాడని భావిస్తున్నారు. అయితే వీరి మధ్య ఘర్షణకు కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు అంటున్నారు.

## గోస్తనీ నది పై మరో వంతెన నిర్మించండి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం టి.నగరపాలెము, తాటితూరు గ్రామాలకు ఆనుకొని ఉన్న గోస్తనీ నది పై మినీ వంతెన నిర్మాణం చేపట్టాలని టి నగరపాలెం పంచాయతీ వార్డు సభ్యులు పూసర్లరామారావు యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానికం గా శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ రెండు గ్రామాల ప్రజల సౌకర్యార్థం గతం లోగోస్తనీ నది పై మినీ వంతెన నిర్మాణం కొరకుదివిస్ కంపెనీ 3 కోట్ల రూపాయిలను మంజూరు చేస్తే గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన పనులు కూడా జరిగాయాని ఆయన గుర్తు చేసారు. 6నెలల్లో దాన్ని పూర్తి చేస్తామని అప్పటి భీమిలి ఎం ఎల్ ఏ ప్రకటించారని కాని నేటికీ అది పూర్తి కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కావున కూటమి ప్రభుత్వం మినీ వంతెన నిర్మాణం పై దృష్టి సారించి దాన్ని పూర్తి చేసి ప్రజలకు మేలు చేయాలని ఆయన కోరారు.

## బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళులు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణం సిపిఎం పార్టీకి బెంగాలీ ప్రజలకి తీరని లోటని భీమిలి సీపీఎం పార్టీ జోన్ జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి అన్నారు స్థానిక చిట్టి వలస సిఐటియు కార్యాలయం వద్ద శుక్రవారంబుద్ధదేవ్ భట్టాచార్య సంతాప సభ జరిగింది ఈ సందర్భంగాఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ 2001 నుండి 2011 వరకు 11 సంవత్సరాలు పాటు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా ఆయన ప్రజలకు సేవలుఅందించారాని అన్నారు.క నిరాడంబరమైన జీవితాన్నిగడుపుతూ కార్మికులు,పేద ప్రజలు ఎంతోమంది రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలిచారని మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీకి చివరి వరకు సేవలు అందించారని ఆయన అన్నారు. కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు రవ్వ నర్సింగరావు, కే నాగరాణి, భాగమలక్ష్మి, ఎస్ అప్పలనాయుడు ప్రజా సంఘాలు ముఠా ఆటో తదితర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

# 18వ శతాబ్దిలోనే మనం విద్యావంతులం

ఇంగ్లాండ్‌లో మొదటి పాఠశాల 1811లో ప్రారంభించబడింది. ఆ సమయంలో భారతదేశంలో 7,32,000 గురుకులములు ఉన్నాయి.

మన గురుకులాలు ఎలా మూసివేయబడ్డాయో, గురుకుల అభ్యాసం ఎలా ముగిసిందో తెలుసుకుందాం.!

గురుకుల సంస్కృతిలో (సనాతన సంస్కృతిలో) ఈ క్రింది విషయాలను బోధించారు.

01 అగ్ని విద్య (లోహశాస్త్రం)
02 వాయు విద్య (గాలి)
03 జల్ విద్య (నీరు)
04 అంతరిక్ష విద్య (స్పేస్ సైన్స్)
05 పృథ్వి విద్య (పర్యావరణం)
06 సూర్య విద్య (సౌర అధ్యయనం)
07 చంద్ర మరియు లోక్ విద్య (చంద్ర అధ్యయనం)
08 మేఘ విద్య (వాతావరణ సూచన)
09 ధాతు ఉర్జా విద్య (బ్యాటరీ శక్తి)
10 దిన్ రాత్ విద్య.
12 శ్రద్ధా విద్యా (అంతరిక్ష పరిశోధన)
13 ఖాగోళ విజ్ఞానం (ఖగోళ శాస్త్రం)
14 భుగోళ విద్య (భౌగోళిక)
15 కాల విద్యా(సమయ అధ్యయనాలు)
16 భూగర్భ విద్య (జియాలజీ %ఌ% మైనింగ్)
17 రత్నాలు మరియు లోహాలు
18 ఆకర్షణ విద్య (గురుత్వాకర్షణ)
19 ప్రకాశ విద్య (శక్తి)
20 సంచార విద్య (కమ్యూనికేషన్)
21 విమాన విద్య (విమానం)
22 జలయన్ విద్య (నీటి నాళాలు)
23 అగ్నియా ఆస్త్రా విద్య (ఆయుధాలు మరియు మందుగుండు సామగ్రి)
24 జీవవిజ్ఞాన విద్య (జీవశాస్త్రం, జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం)
25 యజ్ఞ విద్య

**ఇది శాస్త్రీయ విద్య యొక్క చర్చ. ఇప్పుడు ప్రొఫెషనల్ మరియు టెక్నికల్ విభాగాల గురించి తెలుసుకుందాం!**

26 వ్యాపార్ విద్య (వాణిజ్యం)
27 కృషి విద్య (వ్యవసాయం)
28 పశు పాలన విద్య (పశుసంవర్ధక)
29 పక్షి పాలన (బర్డ్ కీపింగ్)
30 యాన విద్య (మెకానిక్స్)
32 వాహనాల రూపకల్పన
33 రతంకర్ (రత్నాలు & ఆభరణాల రూపకల్పన)
36 కుమ్హార్ విద్యా (కుమ్మరి)
37 లఘు (లోహశాస్త్రం & కమ్మరి)
38 తక్కలు
39 రంగ్ విద్యా (డైయింగ్)
40 ఖాట్వాకర్
41 రజ్జుకర్ (లాజిస్టిక్స్)
42 వాస్తుకర విద్యా (ఆర్కిటెక్చర్)
43 ఖానా బనానే కి విద్యా (వంట)
44 వాహన్ విద్యా (డ్రైవింగ్)
45 జలమార్గాల నిర్వహణ
46 సూచికలు (డేటా ఎంట్రీ)
47 గౌషాలా మేనేజర్ (పశుసంవర్ధక)
48 బాగ్వానీ (హార్టికల్చర్)
49 వాన్ విద్యా (అటవీ)
50 సహయోగి ( పారామెడిక్స్).

ఈ విద్య అంతా గురుకులం లోనే బోధించబడింది, కాని కాలంతో పాటు, గురుకులాలను అదృశ్యము చేసి బ్రిటిష్ వారు ఈ జ్ఞానం అంతటిని కనుమరుగయ్యేలా చేశారు! ఇది మెకాలేతో ప్రారంభమైంది. ఈ రోజు, మెకాలే పద్ధతి ద్వారా మన దేశ యువత భవిష్యత్తు ఇప్పటికీ నాశనం అవుతోంది.

**భారతదేశంలో గురుకుల సంస్కృతి ఎలా ముగిసింది?**

కాన్వెంట్ విద్య పరిచయం గురుకులాన్ని నాశనం చేసింది. భారతీయ విద్యా చట్టం 1835 లో ఏర్పడింది (1858 లో సవరించబడింది). దీనిని 'లార్డ్ మెకాలే' రూపొందించారు.

మెకాలే ఇక్కడ విద్యావ్యవస్థపై ఒక సర్వే నిర్వహించగా, చాలా మంది బ్రిటిషర్లు భారతదేశ విద్యా విధానం గురించి తమ నివేదికలను ఇచ్చారు. బ్రిటిష్ అధికారి ఒకరు జి.డబ్ల్యు. లూథర్ మరియు మరొకరు థామస్ మున్రో! వారిద్దరూ వేర్వేరు ప్రాంతాలను వేర్వేరు సమయాల్లో సర్వే చేశారు. ఉత్తర భారతదేశం (ఉత్తర భారత్) ను సర్వే చేసిన లూథర్, ఇక్కడ 97% అక్షరాస్యత ఉందని, దక్షిణ భారతదేశం (దక్షిణ భారత్) ను సర్వే చేసిన మున్రో ఇక్కడ 100% అక్షరాస్యత ఉందని రాశారు.

భారతదేశం (భారత్) శాశ్వతంగా బానిసలుగా ఉండాలంటే, దాని : : లిదేశీయ మరియు సాంస్కృతిక విద్యావ్యవస్థలి పూర్తిగా కూల్చివేయబడాలి మరియు దాని స్థానంలో : : ఆంగ్ల విద్యా విధానం ఉండాలి అని మెకాలే స్పష్టంగా చెప్పారు మరియు అప్పుడే భారతీయులు శారీరకంగా భారతీయులు అవుతారు , కానీ మానసికంగా ఇంగ్లీష్ వారు అవుతారు.

వారు కాన్వెంట్ పాఠశాలలు లేదా ఇంగ్లీష్ విశ్వవిద్యాలయాలను విడిచిపెట్టినప్పుడు, వారు బ్రిటిష్ వారి ప్రయోజనాలకు పని చేస్తారు.

మెకాలే ఇలా చెప్పాడు - ఒక పంటను నాటడానికి ముందు ఒక వ్యవసాయ క్షేత్రాన్ని పూర్తిగా దున్నుతున్నట్లే, దానిని దున్నుతూ ఆంగ్ల విద్యావ్యవస్థలో తీసుకురావాలి. అందుకే అతను మొదట గురుకులము చట్టవిరుద్ధమని ప్రకటించాడు. అప్పుడు అతను సంస్కృతాన్ని చట్టవిరుద్ధం అని ప్రకటించి గురుకుల వ్యవస్థకు నిప్పంటించాడు, అందులో ఉన్న ఉపాధ్యాయులను కొట్టి జైలులో పెట్టించాడు.

1850 వరకు భారతదేశంలో '7 లక్షల 32 వేల' గురుకుల & 7,50,000 గ్రామాలు ఉన్నాయి. దాదాపు ప్రతి గ్రామంలో గురుకులము ఉంది మరియు ఈ గురుకులములన్నీ 'ఉన్నత విద్యా సంస్థలు' గా ఉండేవి. గురుకులములు ప్రజలు మరియు రాజు చేత కలిపి నడుపుబడేవి.

విద్యను ఉచితంగా ఇచ్చారు.

గురుకులాలు రద్దు చేయబడ్డాయి మరియు ఆంగ్ల విద్యను చట్టబద్ధం చేశారు మరియు కలకత్తాలో మొదటి కాన్వెంట్ పాఠశాల ప్రారంభించబడింది. ఆ సమయంలో దీనిని 'ఉచిత పాఠశాల' అని పిలిచేవారు. ఈ చట్టం ప్రకారం కలకత్తా విశ్వవిద్యాలయం, బొంబాయి విశ్వవిద్యాలయం %ఌ% మద్రాస్ విశ్వవిద్యాలయం సృష్టించబడ్డాయి. ఈ మూడు బానిస యుగ విశ్వవిద్యాలయాలు ఇప్పటికీ దేశంలో ఉన్నాయి!

మెకాలే తన తండ్రికి ఒక లేఖ రాశారు. ఇది చాలా ప్రసిద్ధ లేఖ, అందులో అతను ఇలా వ్రాశాడు: " కాన్వెంట్ పాఠశాలలు భారతీయుల మాదిరిగా కనిపించే పిల్లలను బయటకు తీసుకువస్తాయి కాని వారి మెదడు ఇంగ్లీషు భావజాలంతో నిండి ఉంటుంది.

వారికి వారి దేశం గురించి ఏమీ తెలియదు. వారి సంస్కృతి గురించి వారికి ఏమీ తెలియదు, వారి సంప్రదాయాల గురించి వారికి తెలియదు, వారి జాతి గురించి వారికి తెలియదు, అలాంటి పిల్లలు ఈ దేశంలో ఉన్నప్పుడు, బ్రిటిష్ వారు వెళ్లినా, ఇంగ్లీష్ ఈ దేశాన్ని విడిచిపెట్టదు". ఆ సమయంలో రాసిన లేఖ లో ఉన్న నిజం ఈనాటికీ మన దేశంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ చర్య ద్వారా మన స్వంత భాష మాట్లాడటం మరియు మన స్వంత సంస్కృతిని చూసి సిగ్గుపడటం, మనల్ని మనం తక్కువగా భావిస్తున్నాము.

మాతృభాష నుండి దూరం కాబడిన సమాజం ఎప్పటికీ అభివృద్ధి చెందదు మరియు ఇది మెకాలే యొక్క వ్యూహం! నేటి యువతకు భారతదేశం కంటే యూరప్ గురించి ఎక్కువ తెలుసు. భారతీయ సంస్కృతిని గొప్పతనం తెలుసుకోండి.

మన భారతీయ సంస్కృతి , వారసత్వాన్ని తిరిగి పొందే సమయం ఇది.

## మాదక ద్రవ్యాల దుష్ప్రభావంపై అవగాహన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించే విషయంపై ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) గోపాలపట్నం మరియు జ్ఞానాపురం సచివాలయం మహిళా పోలీసుల సహకారంతో నగరంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ఎన్ఎస్ ఎస్ యూనిట్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ నషా ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ కె.మాణిక్య కుమారి స్వాగత్ పన్యా సంతో కార్యక్రమాన్ని ప్రారంభించి అతిథులను పరిచయం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ శ్రీ. ఎల్.ఉపేంద్ర విద్యార్థులు డ్రగ్స్‌ను వాడవద్దని, దుర్వినియోగం చేయవద్దని, వాటికి బానిసలుగా మారవద్దని ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర సూచించారు. నగరంలో చాలా మంది యువత డ్రగ్స్‌కు బానిసలై అక్రమంగా కొనుగోలు చేస్తూ జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. ఈ డ్రగ్ రాకెట్‌ను దాని మూలాల నుంచి తొలగించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రయత్నిస్తోంది అన్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ జి. దాసు వివిధ రకాల మాదకద్రవ్యాలు, యువత ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై వాటి ప్రభావాలను వివరించారు. విద్యార్థులు ఇలాంటి పనుల్లో తలదూర్చవద్దని, తమ విద్య, కెరీర్ లక్ష్యాలను సాధించుకోవడంపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం డ్రగ్స్ ఫ్రీ దేశంగా తీర్చిదిద్దుతామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవసరమైన అవగాహన కల్పించినందుకు ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్ మరియు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ బాబు, హెడ్ కానిస్టేబుల్ ఎన్ .రాంబాబు, కానిస్టేబుల్ ఎస్ .సురేష్ , మహిళా పోలీస్ ప్రియాంక, 100 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వయనాడ్ లో భూమి లోంచి వింత శబ్దాలు

### హడలిపోతున్న ప్రజలు

కేరళలోని వయనాడ్ జిల్లాలో ఇటీవల సంభవించిన ప్రకృతి విలయం తీవ్ర నష్టం కలిగించింది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో 413 మంది మరణించగా, ఇంకా 152 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది.

తాజాగా, వయనాడ్ ప్రాంతంలో భూమి లోంచి వింత శబ్దాలు వస్తున్నాయి. వయనాడ్, పాలక్కాడ్, కోజికోడ్ ప్రాంతాల్లో భూమి లోంచి విచిత్రమైన ధ్వనులు వస్తుండడంతో ప్రజలు హడలిపోతున్నారు. ఇప్పటికే కొండచరియలు విరిగిపడిన ఘటనతో తీవ్ర దిగ్భ్రాంతిలో ఉన్న ప్రజలు... భూమి లోంచి వస్తున్న ధ్వనులతో ఇంకేం విపత్తు సంభవిస్తుందోనని భయాందోళనకు గురవుతున్నారు.

ఈ ఉదయం 10.30 సమయంలో భూమి లోంచి శబ్దాలు రావడంతో స్కూళ్లలోని విద్యార్థులు బయటికి పరుగులు తీశారు. పలు ప్రాంతాల్లో ఇలాంటి శబ్దాలు రావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. భూకంపం వస్తుందేమోనంటూ ప్రచారం మొదలైంది.

అయితే, సెంటర్ ఫర్ సీస్మాలజీ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, కేరళ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఈ శబ్దాలు వల్ల ప్రమాదమేమీ లేదని, భూకంపం వస్తుందని భయాలు అవసరం లేదని స్పష్టం చేశాయి.


## మన దేశం మన బాధ్యత

మనం ఏ కులానికి. ఏ మతానికి. చెందినా ఏ రాజకీయ పార్టీకి చెందినా
లేక ఏ దృక్పథాన్ని కలిగిన వారమైనా
**మనందరిదీ ఒకే జాతి అదే భారత జాతి,**
ప్రస్తుతం మన జాతీయ మౌలిక సమస్యలు 'అనైతికత' 'అనైక్యత'
ఒకవైపు 'అనైతికత' కారణంగా అవినీతి, లంచగొండితనం, తాగుడు
వ్యభిచారం, వంచన మరియు మోసం లాంటి నేరాలతో మన యువత 'నిర్వీర్యం'
అవుతుంటే మరోవైపు 'అనైక్యత' కారణంగా కులతత్వం, మత తత్వం
మరియు ప్రాంతీయ తత్వం లాంటి ప్రమాదకర వేర్పాటు వాదాలతో
మనదేశం 'విచ్ఛిన్న' స్థితికి గురవుతుంది.
ఈ విచ్ఛిన్న స్థితి నుండి ఉన్నత స్థితికి మన దేశం రావాలంటే
దానికి పరిష్కారం ఏమిటో తెలుసుకోవడం భారతీయునిగా ప్రతి ఒక్కరి కర్తవ్యం
కావున మన దేశం మన బాధ్యత అనే గొప్ప కార్యక్రమానికి బాధ్యతాయుతంగా
బంధుమిత్రులతో సహా తప్పక రాగలరని
**సనాతన సందేశ కేంద్రం & సమ ధర్మ ప్రచార పరిషత్**
మహబూబ్‌నగర్ సాదరంగా ఆహ్వానిస్తుంది.
తేది : 11 ఆగష్టు 2024 ఆదివారం ఉ॥ 10 గం॥లకు
వేదిక : జిల్లా పరిషత్ సమావేశ మందిరం ( ZP Meeting Hall )
బస్ స్టాండ్ ఎదురుగా, మహబూబ్‌నగర్.

# బడ్జెట్ కేటాయింపులపై దళిత పోరాట సమితి అసంతృప్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో దళితులు పట్ల వివక్ష చూపిస్తుందని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ప్రాతిపదికన అయినా బడ్జెట్లో 15శాతం కేటాయించాల్సి ఉండగా పూర్తిగా కోత విధించిందని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్ అన్నారు.

కేంద్ర దళిత వ్యతిరేక బడ్జెట్‌కు అఖిల భారత నిరసన కార్యక్రమం సీఐటీయూ కార్యాలయం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జై వి ప్రభాకర్ మాట్లాడుతూ

ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ కు చివరి ప్రాతిపదికన కేటాయింపు చేశారని దుయ్యబట్టారు. 1980 నుంచి ఈ ప్లాన్ అమల్లో ఉందన్నారు. 51 లక్షల కోట్లు బడ్జెట్లో 15 శాతం వాటా ప్రకారం 7.5 లక్షల కోట్లు రావాల్సి ఉండగా, 2.5 లక్షల కోట్లే కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో సబ్ ప్లాన్ అమలు చేయాలని, బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. దళితుల అభివృద్ధి గురించి కనీస ఆలోచన చేయలేదన్నారు.

కేంద్ర ప్రభుత్వం దళితులను చిన్న చూపు చూస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం 41ఏ నోటీసు ఇచ్చి కేసులు మంజూరు చేయడం దారుణం అన్నారు. చట్టాన్ని సవరించి తప్పనిసరి అరెస్టు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అరెస్టు నుంచి తప్పించుకోవడంతో అట్రాసిటీ యాక్ట్ నిర్వీర్యం అవుతుందన్నారు. దీనివల్ల భయం పోయి మరిన్ని కేసులు పెరిగిపోతున్నాయి అన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజులు మాట్లాడుతూ బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సవరణలు చేసి అరెస్టు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ కార్యదర్శి రాంబాబు, కెవిపిఎస్ నుంచి సుబ్బన్న చిరంజీవి అంబేద్కర్ మెమొరీ సొసైటీ అధ్యక్షులు కళ్యాణ్రావు గౌతం బాబు, టీ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంద సంస్థకు మరో 5 శాఖలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని విజయ రెసిడెన్సిలో మానవతా స్వచ్ఛంద సంస్థ శాఖ ఆధ్వర్యంలో కొణతాల అప్పలరాజు అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సందర్భంగా కొణతాల అప్పలరాజు మాట్లాడుతూ, మానవతా స్వచ్ఛంద సంస్థని అనకాపల్లిలో నెలకొల్పడానికి కృషి చేస్తామని, ఈ సంస్థ ద్వారా బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు అనకాపల్లి జిల్లా కేంద్రంగా సేవలందించాలని, ఇలాంటి సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సంస్థ ప్రారంభోత్సవం సందర్భంగా అనకాపల్లి వర్తక సంఘ అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు) ని, దంతులూరి దిలీప్ కుమార్ ని, ఆడారి ప్రసాద్ ని, పాయకరావుపేట మానవతా సంస్థ సభ్యులు, గాజువాక మానవతా సంస్థ సభ్యులు, కలిసి రాష్ట్రవ్యాప్తంగా మానవతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.రామచంద్ర రెడ్డి చేస్తున్న మహోన్నతమైన కార్యక్రమాలు వివరించి అనకాపల్లి జిల్లాలో సంస్థకు తమ సహకారం అందించవలసిందిగా కోరారు. కోడూరు రాధా పుష్పావతి సెంట్రల్ కమిటీ డైరెక్టర్ మరిన్ని జిల్లాల్లో మానవతా సంస్థ యూనిట్లు నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు, ఆగస్టు నెల ఆఖరికి ఉమ్మడి విశాఖ జిల్లాలో ఐదు యూనిట్లు ప్రారంభోత్సవం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలియజేశారు,ఈ మానవతా స్వచ్ఛంద సంస్థ యూనిట్ లను నెలకొల్పుటకు కృషి చేస్తున్న పాయకరావుపేట యూనిట్ సభ్యులకు, గాజువాక యూనిట్ సభ్యులకు, ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియపరిచారు, పెద్దల సమక్షంలో నెలకొల్పుటకు తమ వంతు సహకారాన్ని అందజేస్తామని ఈ సందర్భంగా కొణతాల అప్పలరాజు తెలియజేయడం జరిగినది, సమావేశానికి గాజువాక యూనిట్ (చైర్మన్) కృష్ణంరాజు , (ప్రెసిడెంట్) ఎం.వి. సుబ్బరాజు (వైస్ ప్రెసిడెంట్) జి.ఎస్.ఎన్.రాజు (జనరల్ సెక్రెటరీ) సత్య రావు , (డైరెక్టర్) డి.ఎన్. రాజు పాయకరావుపేట (హానర్ బుల్ డైరెక్టర్ )పెదిరెడ్డి ప్రసాద్ (ప్రెసిడెంట్) టెక్కలి రామకృష్ణ , (సెక్రటరీ) ముల్లేటి నారాయణ మూర్తి , (ట్రెజరర్) దుద్దుపూడి సత్యనారాయణ , బుద్ధ చిన్నా మొదలగు సంస్థ సభ్యులు హాజరయ్యారు.

# గిరిజన భవన్‌లో ఆదివాసీ వారోత్సవాలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అన్ని రంగాల్లోనూ వెనుకబడి ఉన్న ఆదివాసీల మనుగడ కోసం రూపొందించి అమలు చేస్తున్న పలు గిరిజన చట్టాలను రక్షించుకుంటామని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు గట్టిగా నినదించారు. ప్రపంచ ఆదివాసీ హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఈ రోజు నుంచి ఈ నెల 15వ తేదీ వరకు నగరంలోని ఎంవిపి కాలని గిరిజన భవన్లో జరుగుతున్న ప్రపంచ ఆదివాసీ వారోత్సవాలను వారు జెండా ఎగురవేసి ప్రారంభించారు. ఈ వారోత్సవాలను విజయవంతం చెయ్యాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంబిడి కోటేశ్వర రావు పిలుపు నిచ్చారు. ఆయన మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయ పరంగా అన్ని రంగాల్లో తీవ్రంగా వెనుకపడ్డ ఆదివాసీ గిరిజనులు సమైఖ్యంగా పోరాడి తమ రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న పలు గిరిజన చట్టాల ఉనికి ప్రస్తుతం ప్రమాదంలో పడిందని, వాటిని తాము సంఘటిత పోరాటాలతో రక్షించుకుంటా మన్నారు. తమ హక్కులను సాధించుకుని వాటిని కలకాలం నిలుపుకుంటా మన్నారు. తమ సమస్యలు, సాధక బాధకాలను ఈ ప్రపంచ ఆదివాసీ వారోత్సవాల్లో కూలంకుషంగా చర్చించి తగు నిర్ణయాలు, తీర్మానాలు చేస్తామన్నారు. కేంద్రంలోని, రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వాలు ఆదివాసీ గిరిజన వ్యతిరేఖ నిర్ణయాలు తీసుకుంటూ తమను తీవ్రంగా నష్ట పరుస్తున్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయం నెలకొల్పుతామని హామీ ఇచ్చి, ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. దీనికి సుమారు 1100 కోట్లు రూపాయల వరకు అవసరమవ్వగా ప్రతి బడ్జెట్లోనూ 3 కోట్లు, లేదా 4 కోట్లు రూపాయలు మాత్రమే కేటాయిస్తున్నారని విమర్శించారు. పలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్నందువల్ల తాము ఉద్యోగావకాశాలను కోల్పో తున్నామని ఆయన అవేదన వ్యక్తం చేశారు. 1/70 చట్టాన్ని నీరు గార్చారని విమర్శించారు. పలు ప్రభుత్వ రంగ సంస్థలను అక్రమంగా ప్రైవేట్ పరం చేస్తూ తమ ఉద్యోగావకాశాలను దెబ్బ తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వారోత్సవాల్లో సంఘం ప్రధాన కార్యదర్శి రూడ సత్యారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డిప్పల సాంబ మూర్తి, కార్యాలయపు కార్యదర్శి సరమండ గీత, కొప్పు చిట్టిబాబు పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసీ బిడ్డలు ఉన్నత స్థాయికి చేరాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆదివాసి బిడ్డలు ఉన్నత స్థాయికి చేరాలని, అందుకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మనం ఎక్కడి నుంచి వచ్చాం అన్న దాని కంటే.. ఏమి సాధించాం అన్నదే ముఖ్యమని, ఆదిశగా గిరిజన విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్ తో తరాలుకు ఆదర్శంగా ఉండాలని ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ పరిపాలన అధికారి , ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసీలుగా పుట్టిన అనేక మంది ప్రముఖులు అయ్యి చాలా సాధించి, చరిత్రలో వారి కొరకు కొన్ని పేజీలు కేటాయించుకున్నారని, అదే తరహాలో గిరిజన విద్యార్థులైన మీరందరూ లక్ష్యాలు నిర్ణయించుకొని సాధన చేసి ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలన్నారు. చదువు ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి చేరగలమని అన్నారు. మన పూర్వీకులను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. యువత వలన మాత్రమే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. ముందుగా మనలో మార్పు ద్వారా సమాజ మార్పును కోరుకోవాలి అన్నారు. గిరిజన విద్యార్థుల చదువుతున్న పాఠశాలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, సాధారణ పాఠశాలలోను వారికి మౌలిక సదుపాయాల అందించే దిశగా ఈ ఏడాది ఆచరణ ప్రణాళిక ద్వారా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు పట్ల ప్రభావితం కాకుండా నిర్దేశించుకున్న లక్ష్యసాధన దిశగా దృష్టి సారిస్తే మంచి ఫలితాలు సాధ్యమై ఉన్నత స్థానాలను అధిరోహించడం జరుగుతుందన్నారు. ధైర్య సాహసాలు గల ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాల్లో ఉంటూ ఏ సమాజం నుంచి మనం వచ్చామో వారిని అభివృద్ధి చేసే దిశగా ఎదగాలని సూచించారు. స్వాతంత్ర సమరయోధులైన మన పూర్వీకులను మనం గుర్తు చేసుకుని నివాళులర్పించు కుంటున్నామన్నారు. గిరిజనులను సైన్యముగా చేసుకుని అల్లూరి సీతారామరాజు పోరాడారన్నారు.

అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన విద్యార్థులు కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఆదివాసి దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, గిరిజన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ఉత్సవాల్లో మంత్రి కొండపల్లి



**విజయనగరం:** విద్య ద్వారా ఉన్నత భవిష్యత్తు లభిస్తుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. చదువు తమ జీవన విధానాన్ని మారుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం కలెక్టరేట్ ఆడిటోరియంలో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగింది. వివిధ గిరిజన కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు సంప్రదాయ గిరిజన నృత్యాలు, ఆదివాసీ కళలను ప్రదర్శించి హోరెత్తించారు. హుషారైన గీతాలతో నృత్యప్రదర్శన చేశారు. ముందుగా అడవితల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. గిరిజనులంతా బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని మంత్రి పిలుపునిచ్చారు. సహజవనరుల సంరక్షణకు గిరిజన తెగలు ఎంతగానో పాటుపడుతున్నాయని పేర్కొన్నారు. ఐటిడిఏ ద్వారా ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని అన్నారు. అయినప్పటికీ విద్య, వైద్యం గిరిజనులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాల్సి ఉందన్నారు. డికెపర్తి గిరిజన గ్రామానికి ఫీడర్ అంబులెన్సులద్వారా వైద్యాన్ని అందిస్తామన్నారు. ప్రతీ గిరిజనుడు కనీసం డిగ్రీవరకైనా చదువుకోవాలని కోరారు. ఐటిడిఏ సహకారంతో చిన్నచిన్న పరిశ్రమల స్థాపనకు గిరిజనులకు అవకాశం ఉందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విజయనగరంలో గిరిజనులకోసం స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. డికె పర్తికి రహదారి నిర్మాణానికి, తాటిపూడి రిజర్వాయర్‌లో బోటు షికారు వీలైనంత త్వరగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గిరిజన విశ్వవిద్యాలయాన్ని త్వరగా పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. ఏ గిరిజన గ్రామంలోనైనా పాఠశాల ఏర్పాటుకు సహకారం అందిస్తామని మంత్రి ప్రకటించారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటి పరిరక్షణకోసం ప్రతీఏటా ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. గిరిజనుల సంక్షేమానికి కృషి జరుగుతున్నప్పటికీ, ఇంకా కొన్నిచోట్ల విద్య, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. గిరిజనులు ఏ సమస్యమీద వచ్చినా పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని గిరిజన భవనాన్ని వీలైనంత త్వరగా స్వాధీనం చేస్తామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కాలనీలు, గ్రామాలన్నిటికీ సురక్షిత త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని గిరిజనులు ఉన్నత స్థానానికి ఎదగాలని కలెక్టర్ కోరారు.

విజయనగరం ఎంఎల్‌ఏ పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న విద్య, రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకోవడం ద్వారా గిరిజనులు కొంతమేర అభివృద్ధి చెందారని, ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్ల ద్వారా గిరిజనులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికై, తమ వాణి వినిపిస్తున్నారని చెప్పారు. గిరిజనుల కోసం ప్రభుత్వాలు సంక్షేమ వసతిగృహాలను ఏర్పాటు చేసి విద్యనందిస్తున్నాయని అన్నారు. గిరిజన సంక్షేమం కోసం మాన్సాస్ సంస్థ కూడా తనవంతు కృషి చేస్తోందని చెప్పారు. గిరిజనులకోసం మాన్సాస్ సంస్థ చాలా ఏళ్ల క్రితమే సుమారు 3వేల ఎకరాలను కేటాయించిందని, ఈ స్థలంలో గిరిజనులకోసం కెజి నుంచి పిజి వరకు విద్యనందించే గొప్ప విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని అదితి కోరారు.

జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, జిల్లా బిసి సంక్షేమాధికారి కిడారి సందీప్‌కుమార్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి బి.రామానందంతోపాటు, వివిధ గిరిజన సంఘాల నాయకులు తుమ్మి అప్పలరాజుదొర, డివిజి శ్యామ్, ఎ.వెంకటరమణ, బి.లక్ష్మణరావు తదితరులు మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను వివరించి, వాటిని పరిష్కరించాలని కోరారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ తదితర పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన గిరిజన విద్యార్థులను సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఉన్నతి పథకం ద్వారా 36 మంది గిరిజన మహిళా సంఘాల సభ్యులకు రూ.18,00,000 విలువైన చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిధులను, గిరిజన సంఘాల నాయకులను ఘనంగా సత్కరించారు.

# కనకమహాలక్ష్మి ఆలయంలో శ్రావణ శుక్రవార పూజలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని బురుజుపేటలో వెలిసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చక వర్గాలు విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారికి సుప్రభాత సేవ, ఆరాధన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం విశేష పంచామృతాభిషేకాలు. నిర్వహించారు. ఇందులో భక్తులను భాగస్వామ్యం చేశారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయము సలహా మండలి సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు దంపతులు కనకమహాలక్ష్మి అమ్మవారికి నూతన వస్త్రాలు, పసుపు, కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరిపించారు. ఈ సందర్భంగాశ్రీను బాబు దంపతులు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న దేవతా మూర్తులను దర్శించుకుని తీర్థప్రసాదము స్వీకరించారు. తొలి శుక్రవారం ఎంతో మహిమ గల కనక మహాలక్ష్మి అమ్మ వారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం ఎంతో సంతోషం కలిగించిందని శ్రీను బాబు పేర్కొన్నారు.

# 17 న పర్యావరణ హిత రాఖీల తయారీకి పిలుపు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** పర్యావరణ హిత రాఖీలు తయారు చేయడానికి ఈ నెల 17 వ తేదీన విశాఖలోని జ్యూకి రావాలని విద్యార్థులకు ఇందిరా గాంధీ జులాజికల్ పార్క్ క్యూరేటర్ నందినీ సలారియా పిలుపు నిచ్చారు. శుక్రవారం ఉదయం వృక్షా బంధన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆమె విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎకో ఫ్రెండ్లీ "రాఖీ" తయారు చేయదలచిన వారు రాఖీ తయారు చేయడానికి అవసరమైన మెటీరియల్ తామే తెచ్చుకోవాలి అని కోరారు. పత్తితో తయారు చేసిన నూలు దారం వినియోగించవచ్చున్నారు. చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఔషధ మొక్కల విత్తనాలు ఉపయోగించాలి. కాగితం, అట్ట, పత్తి, నారా, అరటితో తయారుచేసిన వస్త్రాలు వినియోగించవచ్చన్నారు. పర్యావరణానికి హాని కలిగించేవి ఏవి వినియోగించ రాదన్నారు. ప్రకృతి ఆధారిత రంగులను ఉపయోగించాలన్నారు.

ఈనెల 18 వ తేదీ విశాఖ జ్యూ లో వృక్షాబంధన్ మహోత్సవం నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జ్యూ విజిటర్స్ అందురూ పాల్గొనవచ్చు అన్నారు. ఈ రెండు కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ జి మంగమ్మ, జ్యూ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ దివ్య, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, వాలంటీర్లు జె. రవితేజ, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.